

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 26 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 23-01-2026 | పేజీలు :12 | వెల :03/-


జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్



# ముగిసిన దావోస్ పర్యటన

- జ్యూరిచ్ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రానికి తిరిగొచ్చిన మంత్రులు, అధికారుల బృందం
- చివరిరోజు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి

పల్లె వెలుగు



స్విట్జర్లాండ్ దావోస్‌లో జరిగిన ప్రపంచ పారిశ్రామిక సదస్సు గురువారం ముగిసింది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు మూడు రోజుల ఈ సదస్సులో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఆవిష్కరించిన విజన్-2047 డాక్యుమెంట్ ను విస్తృత ప్రచారం కల్పించడంలో సీఎం నేతృత్వంలోని బృందం సక్సెస్ అయ్యింది. ఈ వేదికపై పలు సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తీకరణ చేశాయి. రాష్ట్ర ప్రభుత్వంతో పలు ఒప్పందాలు చేసుకున్నాయి. దావోస్ పర్యటన ముగియడంతో సీఎం రేవంత్‌రెడ్డి జ్యూరిచ్ వెళ్లి అక్కడి నుంచి అమెరికాకు వెళ్లారు. మంత్రుల బృందం దావోస్ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైంది. దావోస్ లో రాష్ట్ర బృందం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నించింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), సుస్థిరాభివృద్ధి, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి పలు సంస్థలతో అవగాహనా ఒప్పందాలు చేసుకున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మూడు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి 12 ముఖాముఖి సమావేశాల్లో పాల్గొన్నారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అధికారుల బృందం సందర్భాన్ని బట్టి వేర్వేరుగా పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు.

# రిపబ్లిక్ డే పరేడ్‌లో తెలుగు రాష్ట్రాలకు మొండి చేయి

పల్లె వెలుగు



ఢిల్లీలో జరగనున్న రిపబ్లిక్ డే పరేడ్‌లో ఈసారి 30 శకటాలు ప్రదర్శించబడతాయి. ఇందులో 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, 13 కేంద్ర శాఖల శకటాలు ఉంటాయి. అయితే తెలుగు రాష్ట్రాలకు చెందిన శకటాలకు ఈసారి అవకాశం దక్కలేదు. కేవలం ఎంపిక ప్రక్రియ మాత్రమే కాకుండా, రక్షణ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన రొటేషన్ పాలసీ కూడా దీనికి కారణమని తెలుస్తోంది. 2024, 2025, 2026 సంవత్సరాలలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కనీసం ఒక్క అవకాశం అయినా లభించేలా ఈ పాలసీ రూపొందించబడింది.

# అమెజాన్‌లో మరో 16 వేల ఉద్యోగాల కోత..!

పల్లె వెలుగు






అమెజాన్‌లో ఉద్యోగాల కోత కొనసాగుతోంది. తాజాగా 16 వేల మందిని తొలగించే అవకాశం ఉందని తెలుస్తోంది. గతేడాది అక్టోబర్‌లో 30 వేల మందిని తొలగించనున్నట్లు రాయిటర్స్ తెలిపింది. తొలి విడతలో 14 వేల మందిని ఇప్పటికే తొలగించారు. రెండో విడతలో భాగంగా ఈనెల 27 నుంచి లేఆఫ్స్ ఇవ్వనున్నట్లు సమాచారం. ఇప్పటికే మేనేజర్లు ఉద్యోగులకు సూచనలు ఇచ్చినట్లు తెలుస్తోంది. 2023లోనూ అమెజాన్ 27 వేల మందిని తొలగించింది.

# ఉపాధి పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

**-పేద ప్రజలంతా ఏకం కావాలి : ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పిలుపు**

న్యూఢిల్లీ బ్యూరో_పల్లె వెలుగు



కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వీబీ-జీఆర్ఎంజీ చట్టానికి వ్యతిరేకంగా, ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పేదలంతా ఐక్యంగా పోరాడాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు నిచ్చారు. "మూడు నల్ల వ్యవసాయ చట్టాలను" తీసుకువచ్చినట్టే, ఎంజీఎన్ ఆర్ఈజీఏ ను రద్దు చేయడం కూడా మోడీ ప్రభుత్వ లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. వీబీ-జీఆర్ఎంజీ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని, ఇందుకు పేద ప్రజలంతా ఏకం కావాలని ఆయన కోరారు. గురువారం నాడిక్కడ జవహర్ భవన్‌లో నిర్వహించిన ఎంజీఎన్ఆర్ ఈజీఏ కార్మికుల జాతీయ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఎంజీఎన్ ఆర్ఈజీఏ అంటేనే పేదలకు హక్కులు కల్పించడమని అన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశానికే చరమగీతం పాడాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారని రాహుల్ విమర్శిం చారు. పేద ప్రజలందరికీ పని హక్కును ఎంజీఎన్ఆర్ఈజీఏ కల్పిస్తే, దాన్ని దెబ్బతీయడమే బీజేపీ, మోడీ కోరిక అని తప్పుబట్టారు. "అవసరమైన వారికి పని కల్పించాలనేది ఆలోచన. ఈ చట్టాన్ని ప్రభుత్వంలోని మూడవ అంచె పంచాయతీ రాజ్‌తో అమలు చేయాలి. పేదలందరికీ ఎంజీఎన్ఆర్ఈజీఏ కింద పని చేసే హక్కు ఉంది. ప్రధాని మోడీ- బీజేపీ ఆ భావనను పూర్తిగా రద్దు చేయాలని కోరుకుంటున్నాయి" అని అన్నారు. "కొన్నేండ్ల క్రితం బీజేపీ మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చింది. దీని పేరుతో రైతులపై దాడి చేసింది.

# హవాలా రాకెట్ గుట్టు రట్టు.. కట్టలు కట్టలుగా డబ్బు

పల్లె వెలుగు



ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పోలీసులు హవాలా రాకెట్ గుట్టు రట్టు చేశారు. ధన్‌కుటి ఏరియాలో ఇల్లీగల్ ట్రేడింగ్ చేస్తున్న ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ తనిఖీల్లో 61 కిలీల వెండి, రూ.2 కోట్ల డబ్బును స్వాధీనం చేసుకున్నారు. నేపాల్ కరెన్సీని రికవర్ చేశారు. ఇల్లీగల్ ట్రేడింగ్, బెట్టింగ్, హవాలా జరుగుతోందన్న సమాచారంతో సోదాలు చేసినట్లు అడిషనల్ డీసీపీ సుమిత్ రామ్‌టేకే తెలిపారు. విదేశీ గ్యాంగ్ హస్తంపై దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికలపై స్టేకు నిరాకరణ



పల్లె వెలుగు

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికలపై స్టే జారీ చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. మల్లన్నసాగర్ ముంపు గ్రామాలను మున్సిపాల్టీలో విలీనం చేయటం చెల్లదని..అందువల్ల ఎన్నికలపై స్టే ఇవ్వాలనే మధ్యంతర అభ్యర్థనను తిరస్కరించింది. వార్డుల పునర్విభజన జీవో 7ను సవాల్ చేస్తూ ఏటిగడ్డ కిష్టాపూర్‌కు చెందిన నరసింహారెడ్డి ఇతరులు వేసిన పిటిషన్లను జస్టిస్ విజయ్ సేన్‌రెడ్డి గురువారం విచారించారు. చేపట్టారు. మల్లనసాగర్‌లో ముంపు గ్రామాలైన ఏటిగడ్డ కిష్టాపూర్, లక్ష్మాపూర్, బంజర్‌పల్లి, వేములఘాట్, నాగారం తాండాకు చెందిన ముంపు గ్రామస్తులకు పునరావాసం కింద గజ్వేల్, ప్రజ్ఞాపూర్‌లో కలపడం అన్యాయమనే వాదనను న్యాయమూర్తి తిరస్కరించారు. ఏడు ముంపు గ్రామాలు భౌతికంగా లేవని ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చినట్టు అడ్వకేట్ జనరల్ చెప్పారు. ఈ వాదనను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు పిటిషనర్లు కోరినట్టుగా మధ్యంతర ఉత్తర్వుల జారీకి నిరాకరించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. విచారణ వాయిదా వేసింది.

గీతం విద్యుత్ బకాయిల్లో రూ.54 కోట్లు చెల్లించాలి. విద్యుత్తు బకాయిలు రూ.108 కోట్లకుగాను రూ.54 కోట్లు చెల్లించాలని గీతం ట్రస్టును హైకోర్టు గురువారం ఆదేశించింది.

# ఆర్సీబీ ఫ్రాంచైజీ కొనుగోలు రేసులో 'వ్యాక్సిన్ ప్రిన్స్'

హైదరాబాద్: పల్లె వెలుగు



ప్రముఖ ఫార్మా సంస్థ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈఓ అదర్ పూనావాలా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రస్తుత ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఆర్సీబీ యాజమాన్యం కోసం బలమైన, పోటీతో కూడిన బిడ్ వేయనున్నట్లు ఆయన గురువారం తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో వెల్లడించారు. కరోనా మహమ్మారి ప్రపంచ మానవాళికి పెను ముప్పుగా మారిన తరుణంలోడ 'కొవిషీల్డ్' వ్యాక్సిన్ తయారీతో అదర్ పూనావాలా 'వ్యాక్సిన్ ప్రిన్స్' గా పేరుపొందడం తెలిసిందే. అలాంటి బయో సైన్సెస్-వ్యాపార దిగ్గజం కూడా ఐపీఎల్ ఫ్రాంచైజీ రేసులోకి దిగడం మరింత ఆసక్తి కలిగిస్తోంది. గతేడాది నవంబర్‌లోనే ఆర్సీబీ మాతృసంస్థ అయిన యునైటెడ్ స్పిరిట్స్‌కు చెందిన డయాజియో, జట్టును అమ్మకానికి పెట్టింది. ఇది తమ ప్రధాన ఆల్కహాల్ వ్యాపారంలో భాగం కానందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ పేర్కొంది. అయితే, 2025 జూన్‌లో ఐపీఎల్ గెలిచిన తర్వాత చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన విజయోత్సవాల్లో తొక్కిసలాట జరిగి 11 మంది అభిమానులు మరణించడంతో అమ్మకం ప్రక్రియ మరింత వేగవంతమైంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. నేడు సిట్ విచారణకు కేటీఆర్



హైదరాబాద్ పల్లె వెలుగు :

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇవాళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిట్ విచారణకు హాజరుకానున్నారు. ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌కు రావాలని ఆదేశించింది. కాగా ఉదయం 9 గంటలకు కేటీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకుని మీడియాతో మాట్లాడతారు. ఇక నిన్న రాత్రి మాజీ సీఎం కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ రావు సమావేశమై ఈ అంశంపై చర్చించారు.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

శుక్రవారం 23-01-2026


## ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల అరెస్టు దుర్మార్గం: బీఎస్పీ

**్రి టీజీ భరత్ వివక్ష వీడాలి: గాడి అరుణ్ కుమార్**

**ం కంపెనీలకు నిధులు.. చిన్న పరిశ్రమలపై నిర్లక్ష్యం**

వెలుగు కర్నూలు బ్యూరో



ుల కోసం శాంతియుతంగా ోళన చేస్తున్న ఎస్సీ, ఎస్టీ శ్రామికవేత్తలను అరెస్టు చేయడం మైన చర్య అని బీఎస్పీ కర్నూలు ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ ంగా ఖండించారు. గురువారం న పాత్రికేయులతో మాట్లాడుతూ.. ్వం అనుసరిస్తున్న వివక్షాపూరిత నాలపై నిప్పులు చెరిగారు. మంత్రి ధానం చెప్పాలి: పరిశ్రమల శాఖ ్రి టీజీ భరత్ తన సొంత ఆల్కలీస్ రీకి రూ. 36.68 కోట్లు ఒకే లో విడుదల చేసుకున్నారని, అలాగే కియా, అపోలో, అదానీ వంటి బడా లకు నిధులు ఇస్తున్నారని అరుణ్ కుమార్ ఆరోపించారు. మరి 700 కోట్ల ుల కోసం ఎదురుచూస్తున్న ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల విషయంలో ఎందుకు ్యం వహిస్తున్నారో మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రోడ్డున తున్న బాధితులు: ఆస్తులు తాకట్టు పెట్టి, అప్పులు తెచ్చి వ్యాపారాలు చేస్తున్న చిన్న ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ వైఖరితో రోడ్డున పడుతున్నారని ఆవేదన ం చేశారు. నెలల తరబడి తిరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంతోనే వారు ోళనకు దిగారని పేర్కొన్నారు. బీఎస్పీ వారి డిమాండ్లకు పూర్తి మద్దతు ఇస్తుందని ం చేశారు. తక్షణమే అరెస్టు చేసిన వారిని విడుదల చేసి, పెండింగ్‌లో ఉన్న ులను చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ్వచ్ఛరథం వచ్చేస్తుంది




ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 22 :

ు ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ పుస్తకాలు అట్ట పెట్టెలు లాంటి వస్తువులు టపడేస్తున్నారా? పొరపాటున కూడా వాటిని బయటపడేయకండి. ఈ వ్యర్థాలకు ంధించి తగిన వస్తువులను మీకు అందజేస్తారు. స్వచ్ఛరథం పేరట రాష్ట్ర ్వం నూతన పథకానికి శ్రీకారం చుట్ట నున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ఈనెల లాంచనంగా ప్రారంభం కానున్నది. స్వచ్ఛరథం పేరున ప్రతి మండలానికి ప్రత్యేక నాన్ని ఏర్పాటు చేశారు. ఈ వాహనం అన్ని గ్రామాలలోనూ పర్యటిస్తుంది. ఇంట్లో వ్యర్థ పదార్థాలను ఈ వాహనంలో డ్రైవర్ కు అందజేస్తే అందుకు అనుగుణంగా కి అవసరమయ్యే చిన్న చిన్న వస్తువులను అందజేస్తారు. వ్యర్థాలను వీధులలోనూ కి కాలువలలోను పడేయకుండా గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెల పేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నది. ఈ ప్రత్యేక వాహనం ద్వారా పదార్థాలను సేకరించడం వల్ల హరిత రాయబారులకు కూడా పని భారం ున్నది. ఈనెల 24న స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ్రతం కార్యక్రమాన్ని ఆయా మండల కేంద్రాలలో లాంఛనంగా ంభించనున్నారు. మహిళలూ! ఇకనుండి మీ ఇంట్లో ఉన్న వ్యర్థాలను యకుండా నిల్వ ఉంచుకోండి.

## ద్ద దేవళాపురం వద్ద లారీని ఢీకొన్న కారు

ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 22 :-




ఆత్మకూరు మండల పరిధిలో పెద్ద దేవలాపురం వద్ద వారం రాత్రి రోడ్డు ప్రమాదం ంది. గోస్పాడు మండలం బవరం గ్రామానికి చెందిన రు మహిళలు ఆత్మకూరు పంలోని దర్గాను ర్శించేందుకు వెళ్లారు. దర్శనం కొని తిరిగి వస్తుండగా దేవలాపురం వద్ద నంద్యాల నుండి గోడు వెళుతున్న ఎరువుల లోడుతో టర్బో వాహనాన్ని కారు ఢీ కొట్టింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా తింది. కార్ లో ఉన్న నలుగురు మహిళలతో పాటు ఇద్దరు పురుషులు సురక్షితంగా టపడ్డారు. కారు డ్రైవర్ తాగి కారు నడపడంతో ప్రమాదం జరిగిందని స్తోంది. కారు లారీ సైడుకు ఢీకొనడంతో అందరూ ప్రాణాపాయ స్థితి నుండి టపడగలిగారు. లేకుంటే పెద్ద ప్రమాదం జరిగి ప్రాణ నష్టం జరిగి ఉండేది.

## పల్లె వెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కర్నూలు రూరల్ తహసీల్దార్ రమేష్ బాబు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు రూరల్ మండల తహసీల్దార్ రమేష్ బాబు గురువారం తన కార్యాలయంలో 'పల్లె వెలుగు' నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని, గ్రామీణ ప్రాంతాల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో 'పల్లె వెలుగు' పత్రిక ముందుండాలని ఆకాంక్షించారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం కావాలి:క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిలా పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలోని సామాన్యుల గొంతుకగా నిలుస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. 'పల్లె వెలుగు' పత్రిక మరెన్నో విజయాలు సాధించాలని ఆయన అభినందనలు తెలిపారు.పాల్గొన్న ముఖ్యులు: ఈ కార్యక్రమంలో పల్లె వెలుగు బ్యూరో చీఫ్ నాగేంద్రుడు, కర్నూలు స్టాఫర్ మల్లికార్జున ప్రత్యేకంగా పాల్గొన్నారు. వారితో పాటు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పత్రికా యాజమాన్యం తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలియజేసింది.

## పల్లె వెలుగు' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్ ఆంజనేయులు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం 'పల్లె వెలుగు' పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పత్రికా ప్రతినిధులతో పాటు రెవెన్యూ సిబ్బంది పెద్ద ఎత్తున హాజరయ్యారు.అట్టహాసంగా ఆవిష్కరణ:క్యాలెండర్‌ను విడుదల చేసిన అనంతరం తహసీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ.. సమాజ హితం కోరే వార్తా కథనాలతో 'పల్లె వెలుగు' పత్రిక ప్రజల మన్ననలు పొందుతోందని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను నిశితంగా పరిశీలిస్తూ, వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. పల్లె వెలుగు పత్రిక మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.హాజరైన ప్రముఖులు:ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పల్లె వెలుగు బ్యూరో నాగేంద్రుడు, జిల్లా స్టాఫర్ మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్రికా ప్రతినిధులు తహసీల్దార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మరియు మండల స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

## సాంకేతికతతోనే నేరాలకు కళ్లెం: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్







**మహిళల భద్రతకు పెద్దపీట వేయాలి**

**60 రోజుల్లోపు పోక్సో కేసుల ఛార్జ్ షీట్ దాఖలు చేయాలి**

**నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు ఆదేశం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపులో అధునాతన సాంకేతికతను జోడించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.(దర్యాప్తులో వేగం – సాంకేతికత వినియోగం: కేసుల దర్యాప్తులో 'నాట్ గ్రిడ్' వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా పోక్సో కేసులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, 60 రోజుల్లోపు ఖచ్చితంగా ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి, కోర్టు ట్రయల్స్‌ను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కృషి చేయాలన్నారు. శాంతిభద్రతలు – మహిళా భద్రత: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు విజిబుల్ పోలీసింగ్ పెంచాలని ఎస్పీ ఆదేశించారు. మహిళల భద్రత విషయంలో రాజీ పడకూడదని, సచివాలయ మహిళా పోలీసులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో పర్యటించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చీటింగ్ కేసుల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పెషల్ డ్రైవ్‌లు: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం (ఓపెన్ డ్రింకింగ్), డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కఠినంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు పోలీసు శాఖపై నమ్మకం కలిగేలా నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గత నెలలో విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, దుర్గా ప్రసాద్, హేమలత, భార్గవి, జిల్లాలోని సిఐలు మరియు ఎస్సైలు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



# కానాల చెరువును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**పల్లె వెలుగు నంద్యాల రూరల్**

నంద్యాల మండలంలోని కానాల చెరువును జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుకు సంబంధించి ఉన్న నాలుగవ స్లూయిస్ ప్రాంతాన్ని సందర్శించి, కేసి కెనాల్ కార్యనిర్వాహక ఇంజనీర్ నుండి సంబంధిత సాంకేతిక, పరిపాలనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కానాల చెరువు కింద మొత్తం మూడు స్లూయిసులు ఉండగా, ఈ చెరువు ద్వారా సుమారు 800 ఎకరాల ఆయకట్టు సాగునీటి లబ్ధి పొందుతోందని ఈఈ ప్రతాప్ కలెక్టర్ కు వివరించారు. గతంలో అనధికారికంగా నిర్మించబడిన నాలుగవ స్లూయిస్‌ను 2019 సంవత్సరంలో గౌరవ న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మూసివేయడం జరిగిందని తెలిపారు. మూసివేసిన నాలుగవ స్లూయిస్ పునరుద్ధరణకు సంబంధించి రైతుల నుండి వినతులు అందిన నేపథ్యంలో, ఈ అంశం పూర్తిగా న్యాయస్థాన పరిధిలో ఉన్నదని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్ పరిశీలన నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులు, సాధ్యాసాధ్యాలపై సంబంధిత శాఖాధికారుల నుండి నివేదికలు కోరారు. న్యాయస్థానం ఉత్తర్వులకు లోబడి, చట్టపరమైన నిబంధనలను అనుసరించి తదుపరి చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సిరివెళ్ల మెట్ట వద్ద రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్







**పల్లె వెలుగు సిరివెళ్ల.**

నంద్యాల జిల్లా సిరివెళ్ల మెట్ట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం ఆయన ప్రమాద స్థలాన్ని స్వయంగా సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన తీరును మంత్రి ఫరూక్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదం అత్యంత హృదయ విదారకమని, ప్రాణనష్టం జరగడం తనను ఎంతో కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు సాహసోపేతంగా వ్యవహరించిన బస్సు క్లీనర్‌ను ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్ మరియు లారీ క్లీనర్ కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించడమైనది అని. బాధితులకు ప్రభుత్వం తరఫున పూర్తి చికిత్స అందుతుందని భరోసా ఇచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి ఫరూక్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ప్రమాదానికి గురైన పూర్తిగా కాలిపోయిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు







**-36 మంది సురక్షితం..ముగ్గురు మృతి పలువురికి గాయాలు.**

**-సంఘటనా స్థలాన్ని పరిశీలించి,సహాయక చర్యల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**-ప్రమాద ఘటనపై దర్యాప్తు వేగవంతం..క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా ఎస్పీ.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

ఆళ్లగడ్డ నంద్యాల జాతీయ రహదారిలో శిరివెళ్ల సమీపంలో నెల్లూరు నుండి 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్ కు వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు శిరివెళ్లమెట్ట వద్ద నిన్న అర్ధరాత్రి సమయంలో బస్సు టైరు పేలడంతో అదుపుతప్పి డివైడర్ మీదుగా దూసుకెళ్లి రోడ్డు అవతలివైపు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని దగ్ధమైంది.ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా 36 మంది సురక్షితంగా బయట పడ్డారు.పలువురు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన తర్వాత బస్సుకు మంటలు వ్యాపించాయి. ఆదారిన వెళ్తున్న డీసీఎం డ్రైవర్ వాహనాన్ని ఆపి బస్సు అద్దాలను పగులగొట్టడంతో ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు.ప్రమాద సంఘటన తెలుసుకున్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు.అనంతరం బస్సు కిటికీలో నుంచి దూకిన కొందరు ప్రయాణికులకు గాయాలు కాగా ఆస్పత్రికి తరలించి క్షతగాత్రులను పరామర్శించి క్షేమ సమాచారాలను తెలుసుకున్నారు.అక్కడి ప్రయాణికులతో మాట్లాడి కేసు నమోదు చేయడంతో పాటు దర్యాప్తు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు , ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ , పలువురు పోలీస్ అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# 3,330 రంగురాళ్ళతో నేతాజీ చిత్రం





**నంద్యాల బ్యూరో. జనవరి 22. (పల్లె వెలుగు ):**

నంద్యాలకు చెందిన పల్లా రమేష్, స్వర్ణ దంపతుల కుమార్తె సాయి భవతి ఇంటర్ చదువుతుంది. కోటేష్ ఆర్ట్ అకాడమీలో చిత్రకళలో శిక్షణ తీసుకుంటుంది. జనవరి 23న స్వాతంత్ర సమర యోధులు సుభాష్ చంద్రబోష్ జయంతి సందర్బంగా ఆర్ట్ అకాడమీలో 13 అంగుళాల పొడవు,10 అంగుళాల వెడల్పు గల డ్రాయింగ్ చార్టు మీద 0.3 యం. యం సైజు గల కుందన్ అనే రంగురాళ్లను క్రమంగా అతికిస్తూ నేతాజీ చిత్రాన్ని తయారు చేసింది. ఈ చిత్రానికి 3,330 రంగురాళ్లను వాడింది. ఈ బొమ్మ తయారు చేయడానికి 4 గంటల సమయం పట్టింది. ఈ సందర్బంగా అమ్మాయి గురువు ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోష్ నేతాజీగా ప్రసిద్ధి చెందిన భారత స్వాతంత్ర సమర యోధులు. బ్రిటిష్ వారిపై వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి, మహా వీరుడు. తన జీవితాన్ని దేశానికీ అర్పించిన మహనీయులు."అజాద్ హింద్ ఫౌజ్ "ను స్థాపించి నేతాజీ గా ప్రసిద్ధి చెందారు."జై హింద్ "అనే నినాదం ఇచ్చారు. అటువంటి మహనీయుని గురించి స్టూడెంట్స్ కు తెలియజేయాలని ఉద్దేశ్యంతో నేతాజీ చిత్రాన్ని ఇలా వినూత్నంగా వేయించాను.మా చిన్నారి సాయి భవతి చాలా చక్కగా చేసింది. హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నాను. చిన్నారి సాయి భవతి మాట్లాడుతూ నాకు స్వాతంత్ర సమర యోధులు నేతాజీ అంటే చాలా ఇష్టం. అందుకే మా గురువు గారి ఆధ్వర్యంలో నేను ఇలా వినూత్నంగా ఆయన బొమ్మను తయారు చేసి ఆ మహా నీయునికి చిత్ర నివాళులు అర్పించాను.?

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లకు తక్షణమే స్పీడ్ లాక్ సిస్టాన్ని అమలు చేయాలి

**ఫిట్నెస్ లేని బస్సులను వెంటనే సీజ్ చేయాలి**



**(పల్లె వెలుగున్యూస్) శిరివెళ్ల**

రోడ్లపై వెళ్లే ప్రయాణాల్లో బస్సుల ప్రయాణం పేద,మధ్య,తరగతి, కుటుంబాలు తక్కువ ఖర్చుతో బస్సుల్లో ప్రయాణం చేసేవారు. అటువంటి బస్సుల్లో ఇప్పుడు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. వరుస సంఘటనలో ఎక్కువ శాతం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు మాత్రమే ప్రమాదానికి గురవుతున్నాయని దీనికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమేనని అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రజక తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు120, నుంచి130 వరకు హై స్పీడ్ పోవడం వలన స్టీరింగ్ కంట్రోల్ కాకపోవడం వలన ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఆ విధంగా జరగకుండా ట్రావెల్స్ బస్సులకు మినిమం స్పీడ్ 60 మాత్రమే బస్సు వెళ్లే విధంగా స్పీడ్ లాక్ చేసి ప్రయాణికుల ప్రజల ప్రాణాలకు ప్రభుత్వం మరియు రవాణా శాఖ అధికారులు భరోసా కల్పించే విధంగా చేసి అదేవిధంగా కొంతమంది డబ్బే ధనార్జనంగా వ్యవహరిస్తూ ఫిట్నెస్ లేని బస్సులను కూడా రంగులతో ఆకర్షించే విధంగా చేసి రోడ్లపై తిప్పుతూ అమాయక ప్రజల ప్రాణాలు బలికొంటున్నారు. అటువంటి బస్సులను తక్షణమే గుర్తించి వాటిని సీజ్ చేసి వాటిని నడుపుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా రవాణా శాఖ అధికారులు వహించాలని వారు డిమాండ్ చేశారు.

# దోమల నివారణకు ఫాగింగ్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 22 :**

గ్రామీణ ప్రాంతాలలో దోమలను నివారించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపడుతూ ఉంది. డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం గురువారం సాయంత్రం రామాపురం గ్రామాన్ని సందర్శించారు. స్వీయ పర్యవేక్షణలో గ్రామంలో సాగించే పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామాలలో దోమలు పెడితే నివారించేందుకు సంత జుటూరు బండి ఆత్మకూరు గ్రామాలలో ఫాగింగ్ పనులను చేపట్టడం జరిగిందని, మిగతా గ్రామాలలో కూడా ఫాకింగ్ పనులను చేపడతామని డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం వివరించారు.

4

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

శుక్రవారం 23-01-2026

# రావి ఆకుపై నేతాజి సుభాష్ చంద్రబోస్ చిత్రం

**రావి ఆకుపై సుభాష్ చంద్రబోస్ ఆకృతిని తయారు చేసి అబ్బురపరిచిన 8వ తరగతి విద్యార్థి ఈరన్న.**





**ఆదోని (పల్లె వెలుగు):** భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని స్థాపించి బ్రిటీష్ సామ్రాజ్య వాదులకు ముచ్చెమటలు పట్టించిన స్వతంత్ర సమరయోధుడు నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి జనవరి 23 న పురస్కరించుకొని పట్టణంలోని అమరావతి నగర్ లో నివాసముంటున్న సెంట్రింగ్ మేస్త్రీ యం. నరసింహులు, యం.దేవికల పెద్ద కుమారుడు నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల 8వ తరగతి ఏ విభాగం లో చదువుతున్న యం.ఈరన్న రావి ఆకుపై నేతాజి సుభాష్ చంద్రబోస్ చిత్ర పటం ఆకృతిని తయారుచేసి అబ్బురపరిచాడు. పాఠశాల మండల విద్యాధికారి -2 శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థి యం.ఈరన్న ను డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఎన్. కీర ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఈరన్న మాట్లాడుతూ డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్.కీర ప్రత్యేక శిక్షణతో ఈ చిత్రాన్ని చేశానని, ఈ చిత్రం చేయడానికి 2 గంటల సమయం పట్టిందని తెలిపాడు. అనంతరం డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్. కీర మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను నైపుణ్యాన్ని వెలికితీసేందుకు మరియు స్వతంత్ర సమరయోధుల గురించి తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటామని తెలిపారు.

# బీసీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలి ప్రిన్సిపాల్ ప్రవంతి**

**ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష**



**పఠాన్ చెరు, జనవరి 22** రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో బీసీ,ఎస్సీ, ఎస్టీ ఏడాదికి సీట్లు భర్తీకి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువు జనవరి, 25 వరకు గడువు పొడిగించారు. బీసీ గురుకుల మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో 2026 -27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశాలకు ఆన్ లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు బీసీ గురుకుల మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల అల్లాదుర్గ్, ఐనోల్ ప్రిన్సిపాల్ బి.ప్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీకి కూడా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రవంతి తెలిపారు. అర్హత పరీక్ష ఆధారంగా విద్యార్థుల సీట్ల ఎంపిక జరుగుతుందని అన్నారు. కావున అర్హత కలిగిన బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్య పౌష్టికాహారం, యూనిఫామ్, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా అందించనున్నమని కావున అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 25వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రవంతి కోరారు.


# రెవెన్యూ క్లినిక్ అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

**పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో సమస్యలు రాకూడదు.**

**పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి.**

**జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.**






**పల్లె వెలుగు నంద్యాల.** రెవెన్యూ క్లినిక్ అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ కలెక్టరేట్లోని విసి హాల్ నుంచి రెవెన్యూ క్లినిక్, పట్టాదారు పాస్ పుస్తకాలు, రీ సర్వే స్టేటస్, పిజిఆర్ఎస్ రీ ఓపెన్ అర్జీలు, జాయింట్ ఎల్పిఎమ్స్ తదితర అంశాలపై నంద్యాల డివిజన్ ఆర్డిఓ, తాసిల్దారులు, వీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ద్వారా భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ అధికారులు సిబ్బంది భూ బాధితులను పదేపదే కార్యాలయాలు చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు భూ సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో రైతుల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఆర్డీవో, తాసిల్దార్ తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కుల ధ్రువీకరణ పత్రాలు, వివిధ సమస్యలపై తాసిల్దార్ కార్యాలయానికి అందజేసిన అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ అయిన అర్జీలపై దృష్టి సారించి బాధితులకు నాణ్యమైన పరిష్కార నివేదిక అందజేసి అర్జీలను క్లోజ్ చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు రెవిన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులకు కూలంకుషంగా వివరించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, ల్యాండ్ అండ్ సర్వే ఏడి, వీఆర్వోలు సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

**అన్న క్యాంటీన్లను పటిష్టంగా నిర్వహించాలి.**

**జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలను పూర్తిగా నివారించాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో పారిశుద్ధం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయ్ ఆనంద్ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో పారిశుద్ధ్య, అన్న క్యాంటీన్ల నిర్వహణ, సంక్షేమ వసతి గృహాలు నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తదితర అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుద్ధ్య నిర్వహణలో నంద్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు. మరియు అన్నయ్య క్యాంటీన్లను పటిష్టంగా నిర్వహించి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం ప్రజలకు ఇచ్చేటట్లు చూడాలన్నారు. అన్నా క్యాంటీన్లలో ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా గంజాయి మాదగదరవ్యాలను పూర్తిగా నివారించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు సంబంధిత శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవక తవకులపై సమగ్ర విచారణ జరిపించాలి

**ఫీల్డ్ అసిస్టెంట్ గా చలామణి అవుతూ అవినీతికి పాల్పడుతున్న శ్రీనివాసులపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు చేపట్టాలి.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** డోన్ మండలం తిమ్మాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకలు అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామంలో ఉపాధి పనులు పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్ గా చెలమని అవుతూ పెత్తనం చలాయిస్తున్న శ్రీనివాసులు పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో పిడి సూర్యనారాయణ కి ఆధారంతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎస్.బాబా ఫక్రుద్దీన్. జిల్లా సహాయ కార్యదర్శి బి. నారాయణ. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డోన్ మండల కార్యదర్శి. మనోహర్. అఖిల భారత యువజన సమాఖ్య డోన్ మండల కార్యదర్శి జి పృథ్వి కుమార్ తిమ్మాపురం సిపిఐ గ్రామ శాఖ. కార్యదర్శి చల్లా సురేష్ సిబిఐ నాయకులు వరదరాజులు సూర్యచంద్ర దండగల సురేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా డోన్ మండలం తిమ్మాపురం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు లో జరుగున్న అవినీతి అక్రమాలు పరిశీలనకు వెళ్లడం జరిగింది ఈ గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే వాళ్ళు కేవలం 9 మంది మాత్రమే పనులు చేస్తుంటే మస్టర్ లో మాత్రం ఫీల్డ్ అసిస్టెంట్ గా చలామణి అవుతున్నా శ్రీనివాసులు తనకు ఇష్టం వచ్చిన వారికి అంటే దదాపుగా 54 మందికి హాజరు వేయడం జరిగింది.(నిన్న అనగా 21- 01- 2026 వ తేదిన కూడా 9 మంది మాత్రమే పని చేస్తే 54 మందికి హాజరు వేశాడు) ఈరోజు పని జరిగే ప్రాంతం దగ్గరకు ఉదయం 8 గంటలకు వెళ్తే అక్కడ ఎవరు లేరు అక్కడ ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ గా చలామణి అవుతున్నా శ్రీనివాసులు అడిగితే నిర్లక్ష్యం గా మేము అంతే మాకు ఇష్టమైన వాళ్ళుకు వేస్తాము అని సమాధానం చెప్తున్నాడు. దీనిపై డోన్ ఏ పి ఓ కి ఫోన్ లో సమాచారం ఇచ్చాము. దీనిపై వెంటనే ఎంపీడీవో, ఏ పి ఓ వెంటనే అక్కడ జరిగిన అవినీతి అక్రమాలపై పరిశీలించి చర్యలు తీసుకొని ఫీల్డ్ అసిస్టెంట్ గా చలామణి అవుతున్నా శ్రీనివాసులు పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# రంగంలోకి వైద్య బృందం

**పేదల జేబులకు కత్తెర**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 22:_**

నంద్యాల జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ గ్రామీణ వైద్యుల వైద్యశాలలను పరిశీలించి 24 గంటలు గడవక ముందే వైద్యశాఖ మళ్ళీ రంగంలోకి దిగింది. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి వెంకటరమణ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామీణ వైద్యుల వివరాలను సేకరించే పనులలో నిమగ్నమయ్యారు. బండి ఆత్మకూరు వైద్యాధికారులు సవిత భావనారెడ్డిల సూచనల మేరకు గురువారం బండి ఆత్మకూరులో పలు ప్రైవేట్ వైద్యశాలలను ఆసుపత్రి సిబ్బంది పరిశీలించారు. మండల ఆరోగ్య విస్తరణ అధికారి మునిస్వామి హెల్త్ సూపర్వైజర్ రవికుమార్ హెల్త్ అసిస్టెంట్ చక్రవర్తి తదితరులు పలు వైద్యశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారి నుండి వివరాలను సేకరించారు. పేద ప్రజలకు రిస్క్ తో వైద్యం చేసి రిస్కులో పడవద్దని గ్రామీణ వైద్యులను హెచ్చరించారు. వైద్యులకు సంబంధించిన ట్రైనింగ్ సర్టిఫికెట్లను కూడా పరిశీలించారు. ఎక్కువ మోతాదులో ఉన్న మాత్రలను ప్రజలకు ఇవ్వవద్దని సూచించారు. గ్రామీణ వైద్యశాలలు ప్రథమ చికిత్స కేంద్రాలు గానే నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.



నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు దినేష్ కుమార్, హేమంతా సమీరా ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంత జుటూరు ఈర్నపాడు గ్రామాలలోని ప్రైవేటు వైద్యశాలలను సందర్శించి వారిని వైద్యం విషయంలో సూచనలు హెచ్చరికలు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. మరోవైపు ఆశా వర్కర్లు సైతం గ్రామీణ వైద్యుల విషయంలో వివరాలను సేకరించే పనిలో పడ్డారు. వారికి సంబంధించిన ఆధార్ కార్డులు, విద్యకు సంబంధించిన వివరాలను సేకరించి సంబంధిత వైద్యాధికారులకు నివేదికలను సమర్పించే పనిలో పడ్డారు.

**పేదల జేబులకు కత్తెర**

పేద ప్రజల అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకొని కొందరు గ్రామీణ వైద్యులు పేదల జేబులకు చిల్లులు పెడుతున్నారు. వచ్చిరాని వైద్యంతో సామాన్య ప్రజలను దోపిడీ చేస్తున్నారన్న ఆరోపణలు వెలివెత్తుతున్నాయి. బండి ఆత్మకూరు మండలంలో ని 19 గ్రామ పంచాయతీల పరిధిలో 36 కు పైగా గ్రామీణ వైద్యశాలలు నెలకొని ఉన్నాయి. పెద్ద పెద్ద ఆసుపత్రులలో శిక్షణ పొందినట్లు సర్టిఫికెట్లను సృష్టించుకుని గ్రామాలలో వైద్యమ్ చేస్తూ ఆర్థికంగా వెనకేసుకుంటున్నారన్న విమర్శలు కూడా వినవస్తున్నాయి. సంచార వైద్యశాలల తరహాలో సంకలో బ్యాగులు తగిలించుకొని గ్రామీణ వైద్యులు వైద్యం చేస్తున్నారు. రోగులను పరీక్షిస్తే ఒక రేటు మందులకు ఒకరేట్ అంటూ పేదల జేబులకు కత్తెర వేస్తున్నారు. కొంతమంది గ్రామీణ వైద్యులు ఓవైపు పరీక్షలు నిర్వహిస్తూనే పేషెంట్లకు అవసరమయ్యే మందులను కూడా వారే సరఫరా చేస్తున్నారు. గ్రామీణ వైద్యుల బారినపడి చాలామంది పేదలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్న ఫిర్యాదు అందడంతో జిల్లా కలెక్టర్ ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం వైద్య బృందం గ్రామీణ వైద్యుల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారని సామాన్య ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# శుద్ధ జలాలేవీ విద్యార్థులకు రక్షిత నీరు కరువు






**పాఠశాలలో మూలకు చేరిన ఆర్వో ప్లాంట్**

**కొళాయి బోరు నీరే గతి**

**గూడూరు పల్లెవెలుగు జనవరి 22**

గూడూరు మండలం జూలకల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేయని ప్లాంట్ పాఠశాలలో మూలకు చేరిన ఆర్వో ప్లాంట్ పట్టించుకోని అధికారులు విద్యార్థులకు తప్పని ఇబ్బందులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుద్ధ జలం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు అలంకారప్రాయంగా మారింది. లక్షలు వెచ్చించి పరికరాలు ఏర్పాటు చేశారు.కానీ నిర్వహణను విస్మరించారు. గూడూరు మండలం జూలకల్ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. నిర్వహణ గురించి అటు అధికారులు, ఇటు ఏజన్సీలు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా పడి ఉన్నాయి.దీంతో విద్యార్థులు ఫ్లోరైడ్ నీటిని తాగుతూ కాలం వెళ్లదీస్తున్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇళ్ల నుంచి బాటిళ్లతో తాగునీరు తెచ్చుకుంటున్నారు. అవి అయిపోయాక కొళాయి లేదంటే బోరు నీరే గతి అవుతోంది. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సార్ మా పిల్లలు ఇంటి దగ్గర నుండి వాటర్ బాటిల్ లో నీళ్లు తెచ్చుకుంటున్నారు పాఠశాలలో ఆరో ప్లాంట్ ఉంది కదా ఎందుకు అని అడగగా ఉపాధ్యాయులు ఆర్ఓ ప్లాంట్ పనిచేయడం లేదంటూ అధికారులకు ఈ విషయము తెలియజేశాము ఎన్నిసార్లు విన్నవించుకున్నా దీనిపైన స్పందన లేదంటూ ఉపాధ్యాయులు అంటున్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాఠశాల విద్యకు సంబంధించి చాలా మార్పులు తీసుకొచ్చింది కానీ మూలకు చేరిన రక్షిత నీటి ప్లాంట్లను మాత్రం వినియోగంలోకి తేలేకపోతోందిఅని దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.విద్యార్థులకు శాపంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో 'నాడు-నేడు' పథకంలో భాగంగా పాఠశాలలకు ఆర్వో ప్లాంట్లు మంజూరయ్యాయి. కానీ దీంతో తాగునీటి కోసం విద్యార్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతం.కుళాయిల నీటిని తాగుతున్నారు.గత కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నా బాగుచేయకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అయితే విద్యార్థులకు అత్యవసరమైన తాగునీటి అంశాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు అంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ఇప్పటికైనా మరమ్మతులు చేయించు పిల్లలకు మంచినీటిని అందించాలని అధికారులకు విన్నవించుకుంటున్నారు.

# నంద్యాల 22వ వార్డు సమస్యల పై మంత్రి ఫరూక్ కి వినతి పత్రం అందజేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మరియు వార్డు ప్రజలు

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నంద్యాల పట్టణంలోని 22వ వార్డు (రైతు నగరం) ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని గురువారం నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మరియు వార్డు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో, రైతు నగరంలో నెలకొన్న రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మరియు స్మశాన వాటికకు సంబంధించిన సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యల వల్ల స్థానికులు పడుతున్న ఇబ్బందులను, అలాగే స్మశాన వాటిక వద్ద కనీస సౌకర్యాల లేవని హరిబాబు మంత్రి ఫరూక్ కి వివరించారు. ఈ మేరకు సమస్యల పరిష్కారం కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందజేశారు. వార్డు ప్రజల సమస్యలను విన్న మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా 22వ వార్డు సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబుతో పాటు రైతు నగరం వార్డు ప్రముఖులు, స్థానిక ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా పల్లంశెట్టి పండరి నియామకం

**పోరుమామిళ్ల జనవరి 22 ( పల్లె వెలుగు)**



భారతీయ జనతా పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా పల్లంశెట్టి పండరిని నియమించారు. ఈ సందర్భంగా పల్లంశెట్టి పండరి మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా పార్టీలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన తన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు స్టేట్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శ్రీ వంగల శశి భూషణ్ రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి గారికి, మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి గారికి, పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు గారికి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి గారికి, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు నారిసెట్టి నాగేంద్ర గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను జిల్లాలోని రైతాంగ హితానికి వినియోగిస్తూ, రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. రైతులుప్రభుత్వం మధ్య వారధిగా నిలిచి ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని పల్లంశెట్టి పండరి స్పష్టం చేశారు.

# మంత్రి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇప్పా సుధాకర్



**పాణ్యం జనవరి 22 పల్లె వెలుగు :**



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలను పాణ్యం వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇప్పా సుధాకర్ తెలియజేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ లోకేష్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని మరో 15 సంవత్సరాలు లోకేష్ సారథ్యంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు.మంత్రి లోకేష్ రాజకీయ చైతన్యం,సమయ స్ఫూర్తితో రాష్ట్రంలో టిడిపి పార్టీ మరింత బలం పెంచుకుందన్నారు. లోకేష్ ఇటువంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు జరుపుకుంటూ అభివృద్ధి బాటలో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత సారథ్యం వహించాలని దేవుని కోరుకుంటున్నామన్నారు.?

# రైతు సంఘం నాయకులపై పెట్టిన పీడి యాక్ట్ ను ఉపసంహరించుకోవాలి

**వెనుజులా పై అమెరికా దురాక్రమణ దాడి అమానుషం.**

**ఆదోని (పల్లె వెలుగు):**



వెనీజులాపై అమెరికా దురాక్రమణ దాడిని ఖండించండి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు అప్పలరాజు పై పెట్టిన పిడి యాక్ట్ కేసును ఉపసంహరించుకోవాలి. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ వెనుజులాపై అమెరికా దురాక్రమణ దాడిని ఖండించాలి, అప్పలరాజు పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ పీడీ యాక్ట్ ఉపసంహరించుకోవాలని వేసిన పోస్టర్స్ ను సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్,తిప్పన్న, నాయకులు నాగరాజు,కృష్ణమూర్తి, తదితరులు విడుదల చేశారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శుక్రవారం 23-01-2026

## ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో మజ్దూర్ యూనియన్ కార్మికుల రిలే దీక్షలు



**ఆళ్లగడ్డ జనవరి 22 పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో ఆవరణలో గురువారం నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్మికులు ఒక రోజు రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ సిసిఎస్ గెలుగేట్ కె గంగాధర్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ. తిరుపతి డిప్టీవో మరియు కడప డి పి టి ఓ ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవోలకు వ్యతిరేకంగా ఉద్యోగస్తులపై సస్పెండ్ చేయడం వారిని మానసికంగా వేధించడం జరిగిందని వారి చర్యలకు నిరసనగా గతంలో ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమము సమావేశములు పెట్టి ధర్నాలు చేశామని వారి వైఖరి మారనందున ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని. 1/19 సర్క్యులర్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జోన్ పరిధిలోని మొత్తం 54 డిపోలలో నేడు ఇలాగే నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. ఈ రిలే దీక్షలలో డిపో. డ్రైవర్లు, కండక్టర్లు రమేష్, ఏం. రోశయ్య, జాయింట్ సెక్రెటరీ ఎంఎం భాష ,ప్రచార కార్యదర్శి ఎంవి రాజా,కార్తీక్ ,నరసింహుడు, వై. మాధవుడు, వై.డి. సాయికుమార్ ఎన్ వి సుబ్బన్న టిపి మద్దిలేటి, శిఖామణి, తదితరులు పాల్గొన్నారు.

## నటసార్వభౌముడు రాజశేఖరుడు

**హోళగుంద పల్లె వెలుగు జనవరి22**



కొందరు నటులకు కొన్ని పాత్రలు చక్కగా సరిపోతాయి. అయితే ఏ పాత్ర అయినా చేయగల నటులు కొంతమంది మాత్రమే ఉంటారు. అలాంటి నటుల్లో హోళగుంద గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ఒకరు. పంచాయతీ కార్యదర్శి గా కెరీర్ ఆరంభించిన ఆయన కన్నడ భాషలో వీర అభిమన్యు కాలగా సామూహిక నాటక ప్రదర్శనలో కర్ణుడి పాత్ర పోషించి ఎనలేని అభిమానాన్ని పొందాడు. శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా ఈ నాటక ప్రదర్శన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం గేజె పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో కర్ణుడి పాత్ర పోషించిన రాజశేఖర్ సాక్షాత్తు కర్ణుడు లాగానే నటించారని గ్రామస్తులు అభినందించారు.

## క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు వేగవంతం చేయాలి



**మహానంది, పల్లె వెలుగు**

క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు సిబ్బంది వేగవంతం చేయాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్ చంద్ర రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డును పరిశీలించారు. అనంతరం ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పి, సిహెచ్ ఓ లతో సమావేశం నిర్వహించి, వారు చేపట్టాల్సిన విధివిధానాలను వివరించారు. ఈ సమావేశంలో ఇంతవరకు సిబ్బంది చేసిన పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ భగవాన్ దాస్,డాక్టర్ వేణు, ఎంపీహెచ్ఈఓ హుస్సేన్ రెడ్డి, పి హెచ్ ఎన్ అమీనాబి, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆఖరి తేది ఫిబ్రవరి 3

**జనవరి 22 పల్లె వెలుగు :**

2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికేషన్ పొందిన చిత్రాలకు తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025 ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ తెలిపింది. ఫీచర్ ఫిలిమ్స్, జాతీయ సమైక్యతపై ఫీచర్ ఫిలిమ్స్, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర, సామాజిక చైతన్యం, బాలల చిత్రాలు, చలన చిత్ర రంగంలో టెక్నీషియన్లు, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిలిమ్స్,సినిమా రంగంపై బుక్స్ తదితర రంగాలలో ఈ అవార్డులు ప్రదానం చేయనున్నట్టు టీఎఫ్డీసీ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు







**త్రాగునీరు వృధా చేయకండి**

**పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్.**

**హోళగుంద పల్లె వెలుగు జనవరి22**

స్థానిక హోళగుంద ఈనెల 28వ తేదీన శ్రీ సిద్దేశ్వర స్వామి జాతరను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హొళగుందలో స్పెషల్ శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమం కోసం 20 మంది కూలీలతో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో ఆదేశాలతో సర్పంచ్ చలువాది రంగమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధులలో చెత్త తొలగింపు, డ్రైనేజీలలో సిల్ట్ తొలగింపు కార్యక్రమం ముమ్మరంగా చేపట్టామని తొలగించిన చెత్తను, సిల్టును డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నట్లు వివరించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రజల సహకరించాలని చాలా చోట్ల డ్రైనేజీలపై బండలు రాళ్లు అడ్డుగా పెట్టి ఉన్నారని దీనివల్ల డ్రైనేజీలలో సిల్ట్ తొలగింపునకు డ్రైనేజీలు శుభ్రపరచడానికి సమస్యగా ఉందని ప్రజలు పెట్టిన రాళ్లను వాళ్లే తొలగించాలని గ్రామపంచాయతీకి సహకరించకపోతే అట్టివారికి నోటీసులు పంపి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ హెచ్చరించారు. ఎల్ఎల్సి దిగు కాలుకు నీటి ప్రవాహం నిలిపివేయటం వల్ల త్రాగునీరు సమస్య ఏర్పడకుండా గ్రామ ప్రజలు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నేటి నారా లోకేష్ జన్మదిన వేడుకలకు పట్టణమంతా పసుపు పరిచినట్లు ఉంది ఎంపీటీసీ కలువకూరి రమణ

**పోరుమామిళ్ల జనవరి 22 : (పల్లె వెలుగు)**

నేటి యువనాయకుడు, తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు రాష్ట్ర రాజకీయాల్లో విశేష వరవడిని సృష్టిస్తున్న తెలుగుదేశం పార్టీ ముద్దుబిడ్డ పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదినాన్ని 23వ తేదీ శనివారము అంగరంగ వైభవముగా నిర్వహించనున్నట్లు ఎంపీటీసీ కలువకూరి రమణ తన మాటల్లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు నిర్వహించే జన్మదిన వేడుకల్లో భాగంగా 43 కేజీల కేక్ కటింగ్ ఉదయం 10 గంటలకు కార్యక్రమంతో ప్రారంభమవుతుంది. అలాగే మధ్యాహ్నం విందు (సహపంక్తి భోజనం) ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా,



నాయకులందరిని ఒక తాటి పైకి వచ్చారు. అలాగే కార్యకర్తల మధ్య ఐక్యతను మరింత బలపరుస్తుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నారా లోకేష్ యువతకు ఆదర్శంగా నిలుస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న శ్రామికుడు, నాయకుడని కొనియాడారు. యువతకు ఉపాధి, విద్య, సంక్షేమం వంటి అంశాల్లో రాష్ట్ర అభివృద్ధిలో నారాలోకేష్ గారి ఆలోచనలు భవిష్యత్ ఆంధ్రప్రదేశ్‌కు దిశానిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. ఈ జన్మదిన కార్యక్రమాన్ని అద్భుతంగా విజయవంతం చేయడానికి తెలుగు తమ్ముళ్లు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలవకూరి రమణ పిలుపునిచ్చారు. పార్టీ పట్ల నిబద్ధతను చాటేలా, శాంతియుతంగా, సంతోషంగా వేడుకలను నిర్వహించాలని కోరారు. లోకేష్ జన్మదినం సందర్భంగా ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, రాజకీయంగా మరిన్ని విజయాలు చేకూర్చాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆకాంక్షించాయి అని కలవకూరి రమణ తన మాటల్లో ఆకాంక్షించారు.

# నారాయణపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెపోటుతో మృతి







**నివాళులర్పించిన ఎంఎల్ఏ, మార్కెట్ చైర్మన్**

**కేసముద్రం, జనవరి 22 పల్లె వెలుగు :**

కేసముద్రం మండలం లోని నారాయణపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దురుసోజు ప్రతాపచారి గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన స్వగృహంలో గుండె నొప్పి రావడంతో వెంటనే అకస్మాత్తుగా ప్రైవేట్ వాహనంలో మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం జరుగగా, హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ గా పనిచేస్తున్న చిన్న కూతురు రమ్యకి వివాహము జరగలేదు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నారాయణపురం గ్రామంలోని మృతుడి స్వగృహంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి నారాయణపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాపచారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, మాజీ సర్పంచ్ ఎలిమినేటి రవీందర్, ఉపసర్పంచ్ గుగులోత్ లచ్చు నాయక్ ఉన్నారు.

# పాదయాత్రలో ఇచ్చిన హామీల అమలే లక్ష్యం

**జనవరి 22 పల్లె వెలుగు :**



కుమరం భీం జిల్లాలో 2023లో చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. జైనూరు మండ లం జంగాం, బూసిమెట్ట, కెరమెరి మండలం మోడి గ్రామాల్లో గురువారం నిర్వహించిన సభల్లో గ్రామస్థులతో ముఖముఖి కార్యక్రమాల్లో పాల్గొన్నా రు. అంతకు ముందు ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్, మహిళా సంఘాలకు రాయితీ రుణా లు, రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. జైనూరు మండలం బూసిమెట్ట గ్రామంలో ముఖాముఖిలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. కుమరం భీం జిల్లాలో 2023లో చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. జైనూరు మండ లం జంగాం, బూసిమెట్ట, కెరమెరి మండలం మోడి గ్రామాల్లో గురువారం నిర్వహించిన సభల్లో గ్రామస్థులతో ముఖముఖి కార్యక్రమాల్లో పాల్గొన్నా రు. అంతకు ముందు ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్, మహిళా సంఘాలకు రాయితీ రుణా లు, రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమరం భీం జిల్లాలో 2023లో చేపట్టిన పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర సందర్భంగా ప్రజలు వ్యక్త పరిచిన సమస్యలను వివరంగా నమోదు చేసుకున్నానని అన్నారు. అవే సమస్యలకు సంబంధించిన అంశాలను బడ్జెట్‌లో పొందు పరిచి నిధులు కేటాయించి పరిష్కరిస్తున్నా మని చెప్పారు.

# మొగుళ్ళపల్లి 8వ వార్డ్ మెంబర్ గా గెలుపొందిన చిలకమారి శ్రీనివాస్

**శాలువాతో సన్మానించిన పద్మశాలి సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ**





**మొగుళ్ళపల్లి పల్లె వెలుగు ప్రతినిధి 22**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి గ్రామపంచాయతీ ఎనిమిదవ వార్డు నంబర్ గా గెలుపొందిన చిలుకమారి శ్రీనివాస్ ను మొగుళ్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం నాయకులు చేనేత కార్మికులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ భీమనాధుని సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ శ్రీనివాస్ వార్డ్ నెంబర్ గా గెలుపొందడం ఆనందదాయకమని మొగుళ్ళపల్లి సమగ్ర అభివృద్ధి కోసం పాలకమండలి అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు అలాగే చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా చేనేత కార్మికులు పొద్దంతా కష్టపడితే 200 రూపాయల కూడా కూలి గిట్టుబాటు కావడం లేదని కావున రాష్ట్ర ప్రభుత్వం నెలకు 20 వేల రూపాయలు కూలిగిట్టుబాటు అయ్యే విధంగా పనికల్పించాలని ప్రతినెల చేనేత బంధు పథకం కింద 2,000 నేత కార్మికునికి కండెల చుట్టే వారికి 500 రూపాయలు గత ప్రభుత్వంఅందించిన విధంగానే ఈ ప్రభుత్వం కూడా అందించి చేనేత కార్మికులకు చేయూతనివ్వాలని అలాగే 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు వృద్ధాప్య పింఛను వెంటనే మంజూరు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని కోరారు.

# 19వ రోజు ఎమ్మిగనూరు జిల్లా కోసం కొనసాగిన దీక్షలు






**24వ తేదీ ఆదోని జేఏసీ బందును సంపూర్ణంగా ఎమ్మిగనూరు ప్రజలు వ్యతిరేకిస్తున్నారు**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 22**

ఎమ్మిగనూరు జిల్లా ప్రకటించాలని దాదాపుగా 19వ రోజు ఎమ్మిగనూరు ప్రధాన కూడలిలో నిరాహార దీక్షలో కొనసాగుతున్నాయి. పాలక మరియు ప్రతిపక్షాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం చాలా బాధాకరం కనీస మద్దతు కూడా తెలపలేని పరిస్థితిల్లో ఎమ్మిగనూరు ప్రజాప్రతినిధులు ఉన్నారా అని జేఏసీ నాయకులు విమర్శించారు. ప్రజా ప్రతినిధులకి కేవలం ఓట్లు సీట్లు మాత్రమే ఎమ్మిగనూరు కావాలి అభివృద్ధికి అవసరం లేదా అని జేఏసీ నాయకులు ప్రశ్నించారు. ఆదోని జిల్లా జేఏసీ బందును ఎమ్మిగనూరు ప్రజల స్వచ్ఛందంగా తిరస్కరిస్తున్నారని ఎమ్మిగనూరు మీద ప్రజలకుండే ఆలోచన కూడా రాజకీయ ప్రజాప్రతినిధులకు లేదని జేఏసీ నాయకులు విమర్శించారు. ఎమ్మిగనూరు జేఏసీ ద్వారా ఉద్యమం ఉధృతం అవుతున్న తరుణంలో ఐదు నియోజకవర్గాల ప్రజలు నిజ నిజాలు వాస్తవాలు అర్హతలు అర్థం చేసుకుంటున్నారని జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదోని జిల్లాకు మద్దతు తెలిపిన ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు ఆదోనిలో వెళ్లి ఓట్లు సీట్లు అడుక్కోవాలని ఎమ్మిగనూరు ప్రజలు చర్చించుకుంటున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. రాజకీయ పార్టీలను వదిలి ఎమ్మిగనూరు స్థానిక ప్రజలుగా ఎమ్మిగనూరు జిల్లా ఉద్యమానికి మీ యొక్క స్వేచ్ఛతో మద్దతు తెలపచ్చని జేఏసీ నాయకులు తెలిపారు. ఎమ్మిగనూరు అభివృద్ధిపై ఏ ఒక్క డిమాండ్ లేని ఆదోని జిల్లా జేఏసీకి మద్దతు తెలిపి ప్రత్యక్షంగా ఉద్యమాన్ని నడిపిస్తున్న రాజకీయ పార్టీల భవిష్యత్తు ఎందో ఆలోచించుకోవాలని జేఏసీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చిన్ని ప్రసాద్ చార్లెస్ లక్ష్మన్న రాము నాని గోవిందమ్మ బతుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంను సందర్శించిన సీపీఐ నేత నారాయణ





**నారాయణను సత్కరించిన రాష్ట్ర మంత్రి సీతక్క**

**సమ్మక్క- సారలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ**

**ములుగు/మేడారం :జనవరి 22 (పల్లె వెలుగు):**

సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ గురువారం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను సందర్శించారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన సీపీఐ శతవసంతాల బహిరంగ సభ, పార్టీ జాతీయ కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలలో పాల్గొన్న అనంతరం నారాయణ పార్టీ నాయకులతో కలసి మేడారం సందర్శించారు. తొలుత ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ కె. నారాయణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క నారాయణను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తాడ్వాయి మండలం లోని మేడారాన్ని నారాయణ సందర్శించి లక్షలాది మంది దర్శించుకునే జాతర ప్రాంతాన్ని పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జాతర పునరుద్ధరణ పనులను పరిశీలించి, భక్తులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ కె నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 251 కోట్లు ఖర్చు చేసి జాతర పునరుద్ధరణ పనులు చేపట్టడం హర్షణీయమని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సూచించారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారంకు కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం నిధులను కేటాయించక పోవడం సరికాదని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న జాతర పట్ల వివక్ష కేంద్రానికి సరికాదని సూచించారు. సమ్మక్క-సారలమ్మ లు స్వేచ్ఛా, సమానత్వం కోసం, శాంతి, ఐకమత్యం కోసం పోరాడిన వీరవనితలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారధి,రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, నాయకులు, యండి అంజధ్ పాష, బండి నర్సయ్య, ఇంజం కొమురయ్య, చిక్కుల వెంకటేష్, పాత్రికేయులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎన్ఎండి ఫిరోజ్



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయంలో 4 గురు లబ్ధిదారులకు 1,21,696 రూపాయలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పంపిణీ చేశారు. అనంతరం వైద్య సహాయం పొందిన రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వారి యోగక్షేమాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత టిడిపి నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాలి – వెంకట దాస్ మెప్మా పిడి



**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( జనవరి 22 )**

బేతంచర్ల మండల ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరవేయాలని మెప్మా పీడీ వెంకట దాస్ గురువారం అన్నారు. బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయం నందు మెప్మా సిబ్బంది కి మరియు ఆర్పీలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిబ్బందికి మరియు ఆర్పీలకు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాలని పీడీ అన్నారు .అదేవిధంగా తీసుకున్న రుణాలను రి పేమెంట్ సక్రమంగా జరగాలని ఆర్పిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది టీఎంసీ సూర్య నారాయణ, సివో ఇద్రుస్ భాష, డి ఈ ఓ సువర్ణ,డి ఆర్ పి వేమారెడ్డి మరియు ఆర్పీలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు నేషనల్ స్కూల్ శ్రీలత ఎంపిక



**ఆదోని (పల్లె వెలుగు):**

మండల పరిధిలోని పెద్ద తుంభలం నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 7 వ తరగతి చదువుతున్న విద్యార్థిని వందగల్లు శ్రీలత తల్లిదండ్రులు సరోజ, తిమ్మయ్య. ఏలూరు జిల్లా లోని జంగారెడ్డిగూడెం, జడ్పీహెచ్ఎస్ ముండూరు లో ఈరోజు జరిగిన అసోసియేషన్ సబ్ జూనియర్ ఖో-ఖో పోటీలలో జిల్లా, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జనవరి 31 నుంచి ఫిబ్రవరి 4 వరకు హర్యానా లోని కురుక్షేత్ర లో జరిగే 35 వ సబ్ జూనియర్ జాతీయస్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొంటుంది. గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి పోటీలలో ఎంపిక కావడం వల్ల నేషనల్ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి,ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, ఉమ్మడి కర్నూలు జిల్లా సెక్రెటరీ పి ప్రభాకర్ సారు, అధ్యక్షుడు టి శంకర్ సారు, ట్రెజరర్ కె ఖలీల్ అహ్మద్. తోటి ఉపాధ్యాయులు, ఎంపికైన శ్రీలత మరియు వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.

# అత్తగారూ కొత్త అల్లుడు

**(పల్లె వెలుగు):**

సూర్యుడు కిటికీలోంచి తొంగిచూస్తున్నాడ కిరణ్ ఇంకా దుప్పటి ముసుగు తన్నే పడుకున్నాడు. భార్య సుమ వంటగదిలో నుంచి గరిటెలతో 'సంగీతం' వాయిస్తోంది."ఏవండీ.. లేవండి! సూర్యుడు నెత్తిమీదకు వచ్చేశాడు. ఆఫీసులోలా గుర్రు పెట్టి నిద్రపోకండి" అంటూ సుమ గదిలోకి వచ్చింది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
శుక్రవారం 23-01-2026

# మిత్రుడి కుటుంబానికి రూ.38,600 ఆర్థిక సహాయం అందజేత



**కేసముద్రం, జనవరి 22(పల్లె వెలుగు):**
అమీనాపురం గ్రామానికి చెందిన బండి బాలరాజు ఇటీవల మృతి చెందడంతో, ఆయనతో కలిసి 199394 విద్యా సంవత్సరం చదువుకున్న పదవ తరగతి మిత్రులు గురువారం నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. నాగరాజు మిత్రులు సేకరించిన రూ.38 వేల 600 మొత్తాన్ని బాలరాజు కూతుళ్లు అనూష, శివాని, భార్య మంజులకు అందజేసి, మిత్రుడి కుటుంబానికి తాము ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. 199394 బ్యాచ్ అధ్యక్షుడు నల్లతీగల రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి రామడుగు ధర్మచారి, ఎస్.కె. అఫ్జల్, కముటం స్వామి, రాము, వీరభద్రాచారి, కరుణాకర్, సుధాకర్, శంకర్, సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి: ఏసిజిఇ మందుల శ్రీరాములు



**కేసముద్రం, జనవరి 22 (పల్లె వెలుగు) :**
పక్క ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మహబూబాబాద్ జిల్లా ఏసీజీఇ మందుల శ్రీరాములు అన్నారు. కేసముద్రం స్టేషన్, విలేజ్ కేసముద్రం పాఠశాలలను గురువారం మహబూబాబాద్ జిల్లా 10వ తరగతి పరీక్షల మానిటరింగ్ అధికారి మందుల శ్రీరాములు సందర్శించారు. పాఠశాలలో 10వ తరగతి సిలబస్ పూర్తి అయినదా, రివిజన్ మొదలైందా, ప్రత్యేక పరీక్షలు, ప్రత్యేక తరగతుల నిర్వహణ వివరాలను సేకరించారు. ప్రత్యేక పరీక్షలకు విద్యార్థులు అందరూ హాజరయ్యేలా చూడాలని హెచ్ఎం లకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది వంటిదని, కావున విద్యార్థులు అందరూ అశ్రద్ధ చేయకుండా శ్రద్ధగా చదువుకోవాలని, ట్రిపుల్ ఐటీ బాసర లో సీట్ పొందేలా చదవాలని, ఎస్ఎస్సి పరీక్షల వరకు గల సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. టైం టేబుల్ తయారు చేసుకుని తదనుగుణంగా ప్రిపరేషన్ కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులు కూడా సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వెంకట్ రామ్ నరసయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉల్లాసం, ఉత్సాహం, సృజనాత్మకత పిల్లలమర్రి బాలోత్సవం

**జనవరి 22 (పల్లె వెలుగు) :**
జనవరి 5,6 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో పిల్లలమర్రి బాలోత్సవం, నాలుగవ పిల్లల జాతర అత్యంత ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగాయి. విద్యార్థులలో మానసికోల్లాసం, సాంస్కృతికాభిలాష, సృజనాత్మకత, సమానత్వ భావనలు పెంపొందించడమే లక్ష్యాలుగా గత నాలుగేళ్లుగా పిల్లలమర్రి బాలోత్సవ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రముఖ న్యాయవాది బెక్కెం జనార్ధన్ అధ్యక్షులుగా, ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ పి.ప్రతిభ ప్రధాన కార్యదర్శిగా, వీరాంజనేయులు కార్యనిర్వాహక కార్యదర్శిగా, ఆర్ ప్రమోద్ కోశాధికారిగా ఏర్పడిన బాలోత్సవ సొసైటీ, ప్రతి యేటా బాలోత్సవాలు నిర్వహించడానికి పట్టుదలగా కృషి చేస్తూ వస్తున్నది. మొట్టమొదటిసారిగా డిసెంబర్ 22లో పిల్లలమర్రి బాలోత్సవం విజయవంతమైంది. ఆ తర్వాత 2023, 2024లలో వరుసగా బాలోత్సవాలు ఘనంగా జరిగాయి. కొత్తగూడెం, అమరావతి బాలోత్సవాలను స్ఫూర్తిగా తీసుకున్న పిల్లలమర్రి బాలోత్సవ సొసైటీ, తెలంగాణలోనే మొట్ట మొదటిసారిగా మహబూబ్‌నగర్‌లోని బృందావన్ గార్డెన్స్‌లో 44 రకాల ఈవెంట్లతో దాదాపు ఏడు వేల మంది విద్యార్థులతో విజయవంతంగా బాలోత్సవం నిర్వహించింది. రెండుమూడేళ్లలో జరిగిన బాలోత్సవాలు, పిల్లలను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఎంతగానో ఆకర్షించాయి. సెప్టెంబర్ నెల వచ్చిందంటే చాలుడ బాలోత్సవాలు నిర్వహించే తేదీల కోసం, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాలలు కూడా ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది.

# ప్రపంచమే చూసే మహా జాతర మన మేడారం

**ములుగు జిల్లా బ్యూరో,జనవరి 22 (పల్లె వెలుగు)**








అడవుల్లో పుట్టిన ఒక గిరిజన మహిళ పోరాటం తరతరాల విశ్వాసంగా మారింది. రాజ్యాధికారం, దోపిడీకి ఎదిరించిన సమ్మక్క త్యాగమే నేడు ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన ఆధ్యాత్మిక సమాగమంగా మారింది. అదే శ్రీ సమ్మక్కసారలమ్మ మేడారం జాతర. ఇది కేవలం ఒక పండుగ కాదుడ గిరిజన ఆత్మగౌరవానికి నిలువెత్తు సాక్ష్యం. కాకతీయుల కాలంలో కోయ గిరిజన సమాజానికి చెందిన సమ్మక్క సామంతుల అన్యాయానికి ఎదిరించి పోరాడింది. ఆ పోరాటంలో ఆమె అడవుల్లో అంతర్ధానమైందన్న విశ్వాసమే దేవతారూప ఆరాధనకు నాంది పలికింది. సమ్మక్క కుమార్తె సారలమ్మ కుమారుడు జంపన్న కూడా తల్లి బాటలోనే ప్రజల కోసం పోరాడి వీరమరణం పొందరని గిరిజన కథనం. అందుకే మేడారంలో విగ్రహాలు ఉండవు గద్దెలే దేవతల నివాసాలు. వేదమంత్రాలు ఉండవుడ గిరిజన సంప్రదాయాలే పూజలు. బెల్లం నైవేద్యం, కుంకుమపసుపు, కోళ్ల బలి, వెదురు గద్దెలుడ ఇవే మేడారం జాతర ప్రత్యేకతలు. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతరలో లక్షల కాదుడ కోట్ల మంది భక్తులు పాల్గొంటున్నారు. అడవుల్లో మొదలైన ఆరాధన నేడు దేశవ్యాప్తంగా గిరిజన సంస్కృతికి గుర్తింపుగా నిలిచింది. కేవలం తెలుగు రాష్ట్రలే కాకుండ, ఛత్తీస్గర్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర , ఒరిస్సా వంటి చుట్టుపక్కల రాష్ట్రల నుండి లక్షల్లో భక్తులు ప్రతి రెండేండ్లకు ఇక్కడికి చేరుకొని తమ కోరికలు తీర్చమని వనదేవతలకి తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఇంతటి గొప్ప జాతర కి 1996 లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగ హోదా ని కల్పించింది. ఈ సంవత్సరం జరిగే జాతర కి గతం లో ఎప్పుడు లేనంతగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 251 కోట్లని కేటాయించి మాస్టర్ ప్లాన్ ద్వారా జాతర గద్దెల ప్రాంగనాన్ని ఆధునీకరించింది. కొన్ని వందల సంవత్సరాలు మాన్నికగా ఉండేలాల పూర్తి రాతి కట్టడాలతో ఈసారి మేడారం జాతర భక్తులకి కనువిందు చేయనుంది. రాతి కట్టడాలపై చిత్రీకరించిన ఆదివాసీ సంస్కృతికి చెందిన బొమ్మలు గిరిజన జాతి ఆచరాలకి అద్దంపడుతున్నాయి. గత జాతరకి 2 కోట్ల మంది భక్తులు రాగా ఈసారి 3 కోట్ల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు చెందిన పనులని దాదాపు 6 నెలల ముందే ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాక మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు పంచాయత్ రాజ్ శాక మంత్రి సీతక్క పర్యవేక్షణ లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సారధ్యం లో ఈసారి మేడారం పనులు తుది మెరుగులు దిద్దుకుంటుంది. 2026 మహా జాతర పిలుస్తుంది. జనవరి 28 వ తేదీ. సాయంత్రం 6 గంటలకు కన్నెపల్లి నుంచి పూజారులు సారలమ్మను, కొండాయి నుంచి గోవింద రాజు, పునుగొండ్ల నుంచి పగిడిద్ద రాజులను గద్దెపైకి తీసుకురావడంతో జాతర ప్రారంభం అవుతుందని, జనవరి 29 వ తేదీ. సాయంత్రం 6 గంటలకు చిలకల గుట్ట నుంచి సమ్మక్క తల్లి గద్దెల పై రాక, జనవరి 30వ తేదీ వన దేవతలకు భక్తులు మొక్కులు, జనవరి 31 వ తేదీ సాయంత్రం 6 గంటలకు సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు వన దేవతలు వన ప్రవేశంతో జాతర ముగింపు. మేడారం జాతర 2026 మీకోసం సిద్ధమైంది ఇలా ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ ఆధ్యాత్మిక సమాగమంగా గుర్తింపు పొందిన శ్రీ సమ్మక్కసారలమ్మ మేడారం జాతర2026ను విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. ఈ ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు జరిగే జాతరకు సుమారు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా ఉండటంతో, జాతర నిర్వహణను సాధారణ పండుగగా కాకుండా ఒక మహా పరిపాలనా కార్యాచరణగా రూపొందించారు. భక్తుల రాకపోకలు, భద్రత, మౌలిక వసతులు, వైద్య సేవలు, పరిశుభ్రత వంటి అంశాల్లో ఎక్కడా లోటు లేకుండా చూడాలనే లక్ష్యంతో మొత్తం 21 శాఖలను భాగస్వాములుగా చేసుకుని సమన్వయ చర్యలు కొనసాగుతున్నాయి. జాతర ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లు, 42 సెక్టార్లుగా విభజించి ప్రతి జోన్‌కు జిల్లా స్థాయి అధికారిని జోనల్ అధికారిగా, ప్రతి సెక్టార్‌కు మండల స్థాయి అధికారిని నియమించారు. జాతర కాలంతో పాటు ముందస్తు ఏర్పాట్లు, అనంతర నిర్వహణను దృష్టిలో పెట్టుకుని మొత్తం 42,027 మంది సిబ్బందిని విధుల్లోకి దింపారు. ఇందులో జాతర ప్రధాన నాలుగు రోజుల్లోనే 30,904 మంది అధికారులు, సిబ్బంది సేవలందించనున్నారు.భారీగా భక్తులు తరలివచ్చే నేపథ్యంలో రహదారులు, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో మొత్తం 525 రహదారి సంబంధిత సమస్యలను గుర్తించి అన్ని సమస్యలకు పరిష్కారం చూపారు. మొత్తం 49 రహదారుల్లో మరమ్మతులు, విస్తరణ పనులు చేపట్టగా, 10 కొత్త రహదారులు, 3 కొత్త కల్వర్టులు నిర్మించారు. వాహనాల నియంత్రణ కోసం ఏకదిశ, ద్విదిశ రూట్లను స్పష్టంగా గుర్తించి ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక అమలు చేస్తున్నారు.పార్కింగ్ అవసరాల కోసం మొత్తం 42 ప్రదేశాల్లో 1,418 ఎకరాల విస్తీర్ణాన్ని గుర్తించారు. ఇందులో 235 ఎకరాలు అటవీ శాఖ పరిధిలో, 1,183 ఎకరాలు గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్నాయి. కొన్ని చోట్ల పంట కోత ఆలస్యం, నీటి ముంపు వంటి సమస్యలు ఎదురైనా, సంబంధిత శాఖలు రైతులతో సమన్వయం చేసుకుంటూ పార్కింగ్ ఏర్పాట్లు పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాయి. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో జాతర పనుల కోసం రూ.202.70 కోట్ల వ్యయంతో 24 ప్రధాన పనులు చేపట్టారు. గద్దెల పునర్నిర్మాణం, నాలుగు లైన్ల రహదారుల అభివృద్ధి, ప్రధాన జంక్షన్ల సుందరీకరణ, హెలిప్యాడ్ల మరమ్మతులు వంటి కీలక పనులు ఇందులో ఉన్నాయి. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా 84 పనులు చేపట్టగా, వీటి వ్యయం రూ.53.21 కోట్లుగా ఉంది. రహదారి మరమ్మతులు, క్యూ లైన్ షెడ్లు, సుందరీకరణ పనులు ఉన్నవి . గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పార్కింగ్ అభివృద్ధి, గిరిజన మ్యూజియం మరమ్మతులు వంటి పనులు కూడా పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు.భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించడంలో మిషన్ భగీరథ కీలక పాత్ర పోషిస్తోంది. జాతర ప్రాంతంలో 517 బోర్స్ కేంద్రాలు, 47 సిస్టర్న్లు, 312 ట్యాపులు, 10 చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 5,700 మరుగుదొడ్లు, 285 టాయిలెట్ బ్లాకులు సిద్ధం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడటానికిటీజీఎన్‌పీడీసీఎల్ విస్తృత చర్యలు చేపట్టింది. జాతర ప్రాంతంలో 911 విద్యుత్ స్థంభాలు, 196 ట్రాన్స్‌ఫార్మర్లు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మొబైల్ కమ్యూనికేషన్ కోసం 60 సెల్ టవర్లు, 33 సెల్ ఆన్ వీల్స్, 450 వీఏచ్ఎఫ్ సెట్లు ఏర్పాటు చేసి అన్ని ప్రధాన నెట్‌వర్క్‌ల ద్వారా పూర్తి కవరేజ్ కల్పించారు. రవాణా కోసం టీజీఎస్ఆర్టీసీ ఈసారి చరిత్రలోనే అతిపెద్ద ప్రణాళికను సిద్ధం చేసింది. మొత్తం 4,000 బస్సులు, 51,000 ట్రిప్పులు నడపాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఈ సారి సుమారు ఇరవై లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగించుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వైద్య సేవల పరంగా 5,192 మంది వైద్య సిబ్బందితో పాటు 108 అంబులెన్సులు, 40 బైక్ అంబులెన్సులు అందుబాటులో ఉంచుతున్నారు. అగ్నిమాపక భద్రత కోసం 15 ఫైర్ ఇంజిన్లు, 268 మంది ఫైర్ సిబ్బంది, జంపన్నవాగులో భద్రత కోసం 210 మంది ఈతగాళ్లు, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను మోహరించారు.భక్తుల సౌకర్యం, భద్రత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ సమగ్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగిస్తోంది. అన్ని శాఖల సమన్వయం, కాలపరిమితిలో పనుల పూర్తి లక్ష్యంతో ఈ మహా జాతరను మరోసారి ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలపాలనే దిశగా పాలన ముందుకు సాగుతోంది. **మేడారం జాతర– డిజిటల్ జాతర** భక్తుల సౌకర్యమే లక్ష్యంగా మేడారం జాతర2026కు ఈసారి తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ టెక్నాలజీకి పెద్దపీట వేసింది. లక్షలాది కాదుడ కోట్లాది మంది భక్తులు తరలివచ్చే మహాజాతరలో సమాచార లోటు లేకుండా చూడాలనే ఉద్దేశంతో "మేడారంజాతర 2026" పేరుతో ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రారంభించడంతో పాటు మేడారంజాతర 2026.కమ్ అనే అధికారిక వెబ్‌సైట్ ని ప్రారంభించింది, అదే విధంగా ప్రత్యేకశీగా మై మేడారం వాట్సాప్ చాట్‌బాట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బాట్‌ను వినియోగించుకోవలంటే భక్తులు 7658912300 నెంబర్ ని తమ ఫోన్ లో సేవ్ చేసి వాట్సాప్ లో హాయ్ అని టైపు చేయడం ద్వారా ఈ సేవలు వాడుకోవచ్చు, చాట్‌బాట్ సేవలు ఆంగ్లము మరియు తెలుగులో అందుబాటులో ఉండేలా అధికారులు దీనిని తయారు చేశారు. మేడారం జాతర యాప్‌లో భక్తులకు అవసరమైన అన్ని సేవలను ఒక్క క్లిక్‌తో అందించేలా రూపకల్పన చేశారు. పరిసర వైద్య శిబిరాలు, 108 మరియు బైక్ అంబులెన్సుల లొకేషన్లు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, టాయిలెట్లు, పార్కింగ్ ప్రదేశాలు, తాగునీటి చలివేంద్రాలు, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ వంటి కీలక సదుపాయాల వివరాలు స్పష్టంగా చూపిస్తున్నారు. దేవతల గద్దెల చలనం, ఆలయ స్థానం, ప్రధాన ల్యాండ్‌మార్కులు మ్యాప్ రూపంలో అందుబాటులో ఉండటంతో భక్తులు దారితప్పే పరిస్థితి లేకుండా ఏర్పాట్లు చేశారు.భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ యాప్‌లో ప్రత్యేక సేఫ్టీ మాడ్యూల్ను రూపొందించారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క బటన్ నొక్కగానే సహాయం కోరే ఌూ అలర్ట్, సంఘటనల నివేదిక, ఫిర్యాదుల నమోదు, తప్పిపోయిన వ్యక్తుల సమాచారం, మిస్సింగ్ కేసుల వివరాలు వంటి అంశాలను ఒకే చోట పొందుపరిచారు. ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ద్వారా భక్తులకు తక్షణ మార్గనిర్దేశం అందేలా వ్యవస్థను సిద్ధం చేశారు. ఇక మేడారం 2026 వెబ్‌సైట్ మరియు చాట్‌బాట్ జాతర తేదీలు, సేవల లొకేషన్లు, రవాణా సూచనలు, అత్యవసర సహాయ వివరాలపై భక్తులు అడిగే ప్రశ్నలకు చాట్‌బాట్ వెంటనే సమాధానాలు ఇస్తోంది. అధికారిక సమాచారమే అందేలా ఈ వేదికలను రూపొందించడంతో వదంతులు, అపోహలకు తావు లేకుండా చేయాలనే ఉద్దేశం తో దీనిని తయారు చేశారు. మేడారం జాతర2026ను సంప్రదాయ విశ్వాసంతో పాటు ఆధునిక సాంకేతికతని మేళవించి మహా నిర్వహణగా నిలిపేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. భక్తుల అరచేతిలోనే జాతర సమాచారాన్ని ఉంచేలా రూపొందించిన ఈ యాప్, వెబ్‌సైట్, చాట్‌బాట్‌లుడ ఈసారి మేడారాన్ని నిజంగా ఒక డిజిటల్ మహాజాతరగ మార్చానున్నాయి. ప్లాస్టిక్ రహిత మేడారం మనందరి లక్ష్యం – అరణ్యమే ఆలయం ప్రకృతే దేవత. శ్రీ సమ్మక్కసారలమ్మ మహాజాతర అనేది కేవలం ఒక ఆధ్యాత్మిక సమాగమం కాదు. అది అరణ్యంతో మమేకమైన దేవతా విశ్వాసం, ప్రకృతితో అనుబంధమైన ఆదివాసీ జీవన తత్వం. గుడి గోపురాల కంటే అడవులే పవిత్రమన్న భావనతో, శిల్పాల కంటే వనదేవతలే ప్రధానమన్న ఆలోచనతో మేడారం జాతర శతాబ్దాలుగా కొనసాగుతోంది. మేడారం అడవులు కోయా గిరిజన తెగకు చెందిన సాంప్రదాయ వైద్య జ్ఞానానికి అమూల్యమైన భాండాగారంలాంటివని చర్మవ్యాధుల నుంచి మధుమేహం వరకు వివిధ రుగ్మతలకు చికిత్స చేయడానికి కోయా గిరిజనులు ఉపయోగించే 96కి పైగా ఔషధ వృక్ష జాతులను ఈ అడవులు నిలయంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఆదివాసీ విశ్వాసంలో " అడవి నాశనం అయితే దేవతలు కోపిస్తారు " అనే భావన ఉంది. ఈ నేపథ్యంలో, ప్లాస్టిక్ వంటి సహజ విరుద్ధ పదార్థాలు మేడారం పరిసరాల్లోకి రావడం ఒక అసహజ పరిణామంగా ఆదివాసీ పెద్దలు భావిస్తారు. సమ్మక్కసారలమ్మ దేవతలు అరణ్యాల్లో నివసించే వనదేవతలు. వారి గద్దెలు కూడా అటవీ మధ్యనే ఉన్నాయి. జంపన్న వాగు, వెదురు అడవులు, మహువా (ఇప్ప) చెట్లు, సహజ నేల ఇవే మేడారం ఆలయ నిర్మాణ శిల్పాలు. ఈ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈసారి మేడారం జాతరను ప్లాస్టిక్ రహితంగా నిర్వహించాలన్న పిలుపు సహజంగానే రూపుదిద్దుకుంటోంది. దేవతల స్వరూపంప్రకృతి మధ్య ఉన్న అంతర్గత సంబంధమే ఈ మేడారం జాతరని, ఇటువంటి విలువైన మేడారం ప్రకృతిని కపడుకోవాల్సిన అవసరం ఉందని పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రజలకు పిలుపునిచ్చారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించిన





## పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 22 (పల్లె వెలుగు)

ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి క్యాంప్ ఆఫీస్ యందు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా కమిటి టేబుల్ క్యాలండర్ ను మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం మంత్రి మాట్లాడుతూ, సంక్రాంతి మరియు మేడారం జాతర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, గత ఐదు సంవత్సరాలుగా నా చేతుల మీదనే టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ జరగడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మడుగురి నాగేశ్వరరావు, ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కలాలి మొగిలి గారు,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు జనగాం బాబురావు గారు, ఎస్.టి. యు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ, ఏళ్ల మధుసూదన్ టిపిటిఎఫ్ ములుగు జిల్లా .అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య ,సేవాలాల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పోరిక సునీల్. జిపిఓ ల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు బలుగురి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.బిజీగా ఉన్న షెడ్యూల్లో కూడా ఉద్యోగుల టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క కి ములుగు జేఏసీ కన్వీనర్ మడుగురి నాగేశ్వరరావు మరియు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆహార నాణ్యతలో తేడా వస్తే వేటు తప్పదు

**హోంగార్డ్ నుండి ఎస్పీ వరకు ఒకే ఆహారం అందించాలి**

**ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకాన్**

**(బందోబస్తు సిబ్బందికి ఏర్పాటుచేసిన వసతిలో భోజనం తనిఖీ చేసిన ములుగు జిల్లా ఎస్పీ )**





ములుగు జిల్లా బ్యూరో, జనవరి 22 (పల్లె వెలుగు)

ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందికి అందిస్తున్న భోజన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మెస్‌లో భోజన నాణ్యతను పరిశీలించి, అన్ని ర్యాంకుల అధికారులు, సిబ్బంది తో పాటు పారిశుధ్య కార్మికులకు కూడా సమానమైన, నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు. భోజనం పరిశుభ్రత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఎస్పీ స్థాయి అధికారి స్వయంగా తీసుకునే ఆహారమే బందోబస్తు విధుల్లో ఉన్న ప్రతి సిబ్బందికి అందించాలని ఆహార విభాగం ఇన్‌చార్జ్ అధికారులను ఆదేశించారు.బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బంది ఆరోగ్యం, భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఎస్పీతెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి తో పాటు ఓ ఎస్ డి శివమ్ ఉపాధ్యాయ ఐ పి ఎస్ (డి సి పి పదోన్నతి ఎస్ పి స్థాయిలో ) ఏ ఎస్ పి ఏటూరునాగారం మనన్ బట్ ఎస్ బి సి ఐ శంకర్ ఏటూరునాగారం సి ఐ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నరు.

# రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రమాద మరణాల నివారణ అందరి లక్ష్యం :ఎస్పీ కె.నరసింహ

**నేటిబాలలే రేపటి పౌరులు, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలి.**

**విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణకు అంబాసిడర్స్ గా ఉండాలి.**

**తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల వారికి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించాలి.**



సూర్యాపేట జనవరి 22 (పల్లె వెలుగు)

అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం, జాతీయ రోడ్డు భద్రత మాసిత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట పట్టణ పోలీసు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో 2000 వేల మంది విద్యార్థులు, ఆటో, బారి వాహనాల డ్రైవర్స్, స్థానిక యువత, పౌరులతో కలిసి బారి రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు హాజరై ప్రారంభించారు. స్థానిక 60 ఫీట్ల రోడ్డు నుండి ప్రారంభమైన నళ్ళాభావి సెంటర్, వాణిజ్య భవన్, శంకర్ విలాస్ సెంటర్, ట్యాంక్ బండ్ చౌరస్తాల మీదుగా ఏ వి ఎం స్కూల్ వరకు నిర్వహించారు. జర్నలిస్టు లకు, టీచర్స్ కు, పౌరకు 150 హెల్మెట్ పంపిణీ చేశారు. అనంతరం ఎ వి ఎం స్కూల్ నందు ఏర్పాటు చేసిన సమావేశం నందు విద్యార్థులను, డ్రైవర్లను ఉద్యేసించి మాట్లాడారు.నేటి బాలలే రేపటి పౌరులు, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం విద్యార్థులు భాగస్వామ్యం కావాలి, అంబాసిడర్స్ గా ఉండాలి, తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల వారికి రోడ్డు భద్రత గురించి, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు తెలియజేయాలి అని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు ప్రమాద మరణాల నివారణ ప్రతిఒక్కరి లక్ష్యం కావాలి, ప్రస్తుత సమాజంలో దేశరక్షణలో కంటే రోడ్డు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడేవారు ఎక్కువగా ఉన్నారు. దేశంలో సంవత్సరానికి 5 లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి వీటిల్లో 1.5 లక్షల పైగా పౌరులు మరణిస్తున్నారు, 4 లక్షల వరకు క్షతగాత్రులు అవుతున్నారు, మన తెలంగాణా రాష్ట్రంలో సంవత్సరానికి సగటున 7 వేల మందికి పైగా పౌరులు ఈ రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు అన్నారు. ఈ ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ, రాష్ట్ర డిజిపి గారు అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమం ప్రారంభించడం జరిగినది అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పట్ల ప్రజలకు, విద్యార్థులకు, వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. వాన దారుల నిర్లక్ష్యం వల్లనే అధిక ప్రమాదాలు సంభవిస్తున్నవి అని తెలిపారు. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి అని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పక ధరించాలి, కారు, పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి, మద్యం తాగి వాహనాలు నడపవద్దు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి లైసెన్స్ కలిగి ఉండాలి అని కోరారు. తల్లిదండ్రులు పిల్లల కు వాహనాలు ఇవ్వవద్దు అని కోరారు. పోలీస్ సేవలో వేగం పారదర్శకత పెంచడంలో భాగంగా రాష్ట్ర డిజిపి గారు బాధితుల ఇంటివద్దనే పోలీస్, ఇంటి నుండే అనే ప్రణాళికను తీసుకొచ్చారని దీనిలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అభద్రతాభావంలో ఉన్న వారికి త్వరగా తిను పోలీస్ సేవలు అందుతాయని, ఎవ్వరూ కూడా పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు అన్నారు.

# జిల్లా కేంద్రంలో నూతన ఈద్గా ప్లాట్ ఫామ్ నిర్మాణాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా బ్యూరో, జనవరి 22(పల్లె వెలుగు)

ములుగు జిల్లా కేంద్రంలోని ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ వారికి నూతనంగా నిర్మించిన ఈద్గా ప్లాట్ ఫామ్ సుమారు 15 లక్షల రూపాయలతో నిర్మాణాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంబించారు.ముస్లిం మైనారిటీ వారి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను చేస్తున్నామని రాబోయే రోజుల్లో మైనారిటీ వారికోసం మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ప్రజా ప్రతినిధులు, మైనార్టీ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# వార్షిక ఫైరింగ్ సాధనలో పాల్గొన్న పోలీస్ అధికారులు

**-వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫైరింగ్ రేంజ్‌లో రెండు రోజుల శిక్షణ**

**-వివిధ రకాల ఆయుధాలతో సాధన**

**-ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు**



వరంగల్, జనవరి 22 (పల్లె వెలుగు)

వార్షిక ఫైరింగ్ సాధనలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగానికి చెందిన పోలీస్ సిబ్బందితో పాటు శాంతిభద్రతల విభాగానికి చెందిన అధికారులు గత రెండు రోజులుగా ధర్మసాగర్ మండల కేంద్ర శివారులోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫైరింగ్ రేంజ్‌లో ఫైరింగ్ సాధన చేపట్టారు.ఈ సాధనలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తో పాటు డిసిపిలు, అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఆర్ఐలు, ఇన్స్ పెక్టర్ లు, ఎస్ఐలు పాల్గొని వివిధ రకాల తుపాకులతో లక్ష్యభేద సాధన చేశారు. ఆయుధాల వినియోగంలో నైపుణ్యం పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో చర్చిస్తూ, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని ఫైరింగ్ సాధనకు మరింత అనుకూలంగా అభివృద్ధి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. సదుపాయాల మెరుగుదల ద్వారా శిక్షణ నాణ్యత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ఈ ఫైరింగ్ సాధనలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి తగిన రివార్డులు అందజేస్తామని తెలిపారు. పోలీస్ శాఖలో నైపుణ్యాభివృద్ధికి ఇలాంటి శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిపిలు అంకిత్ కుమార్, దార కవిత, రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీలు చేతన్, శుభం, ట్రైనీ ఐపిఎస్ మనీషా నేహ్రా, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, రవి, రాయల ప్రభాకర్ రావు, శ్రీనివాస్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 30 నుంచి అరకు ఉత్సవ్

(పల్లె వెలుగు)



మూడు రోజులపాటు నిర్వహణ. ప్రధాన వేదికలు డిగ్రీ కళాశాల మైదానం, మాడగడ వ్యూ పాయింట్, పద్మాపురం గార్డెన్, అంజోడ పినేరి విజయవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం. అరకు ఉత్సవ్‌ను ఈ నెల 30, 31, ఫిబ్రవరి 1 తేదీల్లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు అరకు ఉత్సవ్‌పై ముందస్తు సమీక్షను గురువారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ నిర్వహించారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
తెలుగు జాతీయ దిన పత్రిక
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శుక్రవారం 23-01-2026

## మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు సాధించాలి



జనవరి 22 (పల్లె వెలుగు)
త్వరలో జరుగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో విజయం సా ధించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ ఎస్) జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పిలుపునిచ్చారు. త్వరలో జరుగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో విజయం సా ధించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ ఎస్) జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పిలుపునిచ్చారు. నస్పూర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్యలతో కలిసి బా ల్క సుమన్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.. కార్యకర్తలు, నాయకులు వా ర్డు, డివిజన్‌లల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ హామీలు నెరవేర్చకుండా మో సం చేసిందని ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. హామీల అమలు లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. స్థానిక సమస్య లను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. జిల్లా లోని అన్ని మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగిరే విధంగా కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గెలుపే లక్ష్యంగా మున్సిపల్ ఎన్నికల్లో పని చేయాలన్నారు. 31వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు బి. రాజేశ్ బీఆర్ఎస్‌లో చేరడంతో ఆయనకు బాల్క సుమన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, నలుమాసు కాంతయ్య, రాజా రమేష్, వంగ తిరుపతి, గాదె సత్యం, అత్తి సరోజ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల హామీలను నెరవేర్చాలి



జనవరి 22 (పల్లె వెలుగు)
ఎన్నికల సందర్భంగా సింగరేణి కా ర్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. మెమోరాండం ఇస్తున్న బీజేపీ నాయకులు.సింగరేణిని ఏటీఎంలా వాడుతున్న సీఎం, డిప్యూటీ సీఎ. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్. ఎన్నికల సందర్భంగా సింగరేణి కా ర్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టగా వారు ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఎస్ఓ టు జీఎం సత్యనారాయణకు వినతిపత్రం అందిం చిన అనంతరం మాట్లాడారు. సింగరేణి క్వార్టర్లకు మరమ్మతులు చేయించాలని, సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. రిటైర్డ్ కా ర్మికులకు రెండు గుంటల భూమి ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మోసం చేసింద న్నారు. ప్రస్తుత ప్రభుత్వం సింగరేణి నిధులను ఇతర పథకాలను మళ్లిస్తోం దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంస్థ ను ఏటీఏంలా వినియోగిస్తున్నారని దుయ్యబట్టారు. కాంట్రాక్టులు వారి బంధు వులకు, కుటుంబ సభ్యులకు అప్పగించి కంపెనీని దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం లూటీ చేసిన మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. మంచిర్యాల జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి సింగరేణి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎనగం దుల కృష్ణమూర్తి, పానుగంటి మధు, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, జీవీ ఆనంద్ కృష్ణ, కమలాకర్ రావు, మిట్టపల్లి మొగిలి, మద్ది సుమన్, సదయ్య, ఈర్ల సదానందం, బద్రి శ్రీకాంత్, మహేశ్వరి, జ్యోతి, విజయ, స్వప్న, పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న పాలకులు









**దేశ సమగ్రతపై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు**

**ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్**

**అట్టహాసంగా ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా 2వ మహాసభలు**

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 22 (పల్లె వెలుగు)
ఏ సమాజానికైనా అవసరమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక, మానవీయ విలువలు ఇచ్చే సాధన విద్యా, ఆ విద్యను నేటి పాలకులుభ్రష్టుపట్టుస్తున్నారని, సమస్యల సుడిగుండంలో, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని, దేశ సమగ్రతపై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా 2వ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు విద్యార్థుల భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మహాసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ శ్వేతారుణా పతకాన్ని ముఖ్య అతిథిగా హాజరైనా ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ ఆవిష్కరించారు. అనంతరం నారా దిలీప్, అనుముల రాజ్ కుమార్ ల అద్యక్ష వర్గంగా జరిగిన ప్రతినిధుల మహాసభలో ఎన్ ఎ స్టాలిన్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించి 90 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, అలాంటి ఎఐఎస్ఎఫ్ పనిచేస్తుందుకు గర్వపడాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తూ భ్రష్టు పట్టుస్తున్నారని దుయ్యబట్టారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పాలక వర్గాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదనే విషయం వారి పాలనలోనే అర్థం అవుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని దానిలో కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్య కార్పొరేటికరణ, విద్య కేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని, విద్యారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం స్వాగతం పలుకుతోందని, పాలకులు ప్రపంచ బ్యాంక్ సలహాలపై ఆధారపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం' అనే పద్ధతిలో విద్యావ్యాపారానికి పచ్చ జెండా ఊపయాని అన్నారు. ములుగు జిల్లాలో ఉన్న గిరిజన యూనివర్సిటీకి నిధుల కేటాయింపులు పూర్తిస్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. జూనియర్ కళాశాలలలో అమలు కానీ మధ్యాహ్న భోజన పథకమని, సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ హాస్టళ్లు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియాంబర్స్ మెంట్ 9,300 కోట్ల రూపాయలు బకాయిల విడుదల విషయంలో, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థులకు బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు విడుదలపై ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కూడా గ్యారంటీ లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర సర్కారు పెండింగ్ ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిలో ఉన్న ఫీజులను అన్నింటినీ విడుదల చేసి విద్యార్థి లోకాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్, జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, నాయకులు నేరాళ్ళ జోసెఫ్, నారా దిలీప్, అనుముల రాజ్ కుమార్, దుర్గం శివకుమార్, కుమ్మరి రంజిత్, కొండగోర్ల సాయి కుమార్, చెన్నూరి రామ్ చరణ్, జాడి మహేష్, సునర్కని రణధీర్, చీల దేవేందర్, బోడ సాయి, కృష్ణ, రమ్య, సౌజన్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సరైన పత్రాలతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలి



(పల్లె వెలుగు)
వ్యవసాయ భూములకు సంబంధించి రిజి స్ట్రేషన్ సమయంలో పత్రాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయాలని కలెక్టర్ కుమార్ దీప క్ అన్నారు. గురువారం తాండూర్ మండలంలోని రాంపూర్ గ్రామంలో భూముల రీస ర్వే చేయడంపై ద్వారకాపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమగ్ర భూసర్వే అవగాహన సదస్సుకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసీల్దార్ జ్యోత్స్నతో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ నిజాం పాలన సమయంలో భూములు అన్ని వారి ఆధీనంలో ఉండేవని, భూములు ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిన తర్వాత సీ లింగ్, ఇనాం, లావుని పట్టాలు, 38 ఈ, పట్టా భూములు వంటి అనేక రకాలుగా విభ జించి సర్వే నెంబర్, ఖాతా నెంబర్లు తయారు చేశారన్నారు. ఈ సమయంలో జరిగిన భూమార్పులకు సంబంధించి న్యాయస్థానాల్లో కొన్ని కేసులు కొనసాగుతున్నాయని, క్షే త్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేటప్టిన భూభారతి కార్యక్రమంలో భూమి రకాల వారీగా క్రమబద్ధీ కరణ చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలో అందిన దరఖాస్తు ల ను అర్హులను రికార్డులను చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటా మన్నారు. పట్టాదారు మరణించినట్లయితే ఆ భూమి వారసుల పేరిట మార్చేందుకు సరైన పత్రాలను సమర్పించారు. అన్‌సర్వేయిడ్ భూముల జాబితా కింద నమోదైన భూములకు సంబంధించి భూభారతిలో దరఖాస్తులు చేసుకుంటే రికార్డులను సరిచూ సి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం చేపట్టిన భూ భారతి కార్యక్రమంలో భూ సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. అనం తరం రేపల్లెవాడ గ్రామంలోని మహేశ్వరి కాటన్ మిల్లును సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగో లు చేసి సకాలంలో రైతుల ఖాతాల్లో నగదు జమచేయాలన్నారు. అనంతరం తంగళ్ల పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న షెడ్యూల్డు తెగల సంక్షేమవసతి గృహం భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతంగా పను లను చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్, అధికారులు ఉన్నారు.

# బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే దమ్ములేకనే నోటీసుల డ్రామా



హైదరాబాద్, జనవరి 22 (పల్లె వెలుగు)
బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే ధైర్యం లేకనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటీసుల డ్రామాకు తెరలేపారని బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. పాలనా వైఫల్యం, కాంగ్రెస్ పార్టీ వరుస స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సిట్ నోటీసులను ఆయుధంగా మార్చుకున్నారని విమర్శించారు.రేవంత్ బామ్మర్ది బొగ్గు స్కాం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని హరీష్ రావు ఆరోపించారు. ఈ రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే నిన్న తనకు, నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు నోటీసులు ఇచ్చారని స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలని హెచ్చరిస్తూ, ప్రతీకారం అనేది బలహీనుల ఆయుధమని, దమ్మున్న నాయకుడి ఆయుధం ఎప్పుడూ ప్రజాపోరాటమేనని హరీష్ రావు వ్యాఖ్యానించారు. పోలీసులను ఆయుధాలుగా వాడుకోవడం బలహీనతకు నిదర్శనమని, బీఆర్ఎస్ మాత్రం ప్రజల మధ్య నిటారుగా నిలబడి ప్రశ్నిస్తోందన్నారు.నోటీసులకు సమాధానం చెప్పేందుకు బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడూ సిద్ధమేనని, అయితే రేపు ప్రజా కోర్టులో సమాధానం చెప్పేందుకు రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎంత మంది బీఆర్ఎస్ నాయకులను విచారణ పేరుతో వేధించినా, ఆరు గ్యారెంటీలు, నాలుగు వందల ఇరవై హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్‌ను వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ కుంభకోణాలు, వాటాల పంచాయతీలను బట్టబయలు చేస్తూనే ఉంటామని హరీష్ రావు తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ నాయకులు సింహాల్లా గర్జిస్తూనే ఉంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

శుక్రవారం 23-01-2026

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

జనవరి 22 (పల్లె వెలుగు)

మహబూబ్‌నగర్‌లో యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం సంక్షేమఅభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు యువజన కాంగ్రెస్ పాత్రపై స్పష్టమైన దిశానిర్దేశం రానున్న మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోందని నేతలు స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాల్మాన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మితున్ రెడ్డి హాజరై ప్రసంగించారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని నేతలు పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. అలాగే ఓట్ చోరీ అంశం, జాతీయ ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరును మార్చేలా బీజేపీ మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించాలని కోరారు.యువజన కాంగ్రెస్ కార్యకర్తలు డిజిటల్ మాధ్యమాలను సమర్థంగా వినియోగించాలని, విత్ ఐవైసీ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి వార్డు, ప్రతి బూత్ స్థాయిలో యువజన కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని నేతలు



స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత రెడ్డి, జిల్లా ఇంచార్జ్ రఘురామ్ శివంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి సంధ్య, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వాసు, జిల్లా అధ్యక్షుడు అవేజ్, సామిడి చరణ్ రెడ్డితో పాటు జిల్లా, నియోజకవర్గం, మండలాల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్కసారలమ్మ తల్లులను దర్శించుకున్న తీన్మార్ మల్లన్న

జనవరి 22 (పల్లె వెలుగు)



తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం జాతరలో ప్రత్యేక పూజలు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా మేడారం. గిరిజన గూడాల సందర్శన, జీవన పరిస్థితులపై ఆరా..ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం జాతరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి అడవి తల్లి ఒడిలో, జంపన్న వాగు ఒడ్డున వెలసిన శ్రీ సమ్మక్కసారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.అడవిబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపాలైన సమ్మక్కసారలమ్మ తల్లులను దర్శించుకోవడం గర్వకారణమని ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న తెలిపారు. సంప్రదాయ రీతిలో ఎత్తు బంగారం సమర్పించి తల్లుల ఆశీర్వాదం పొందారు. మేడారం జాతర గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మాభిమానానికి ప్రతీకగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.జాతర అనంతరం ములుగు జిల్లా పరిధిలోని కొన్ని గిరిజన గూడాలను తీన్మార్ మల్లన్న సందర్శించారు. అక్కడి ప్రజలతో మమేకమై వారి జీవన విధానం, సమస్యలు, అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. గిరిజనుల జీవన ప్రమాణాల మెరుగుదలకు తమ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు సుదగాని హరిశంకర్ గౌడ్, మాదం రజనీ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్లబొయిన ఓదేలు యాదవ్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజా గౌడ్తో పాటు హన్మకొండ, వరంగల్, మెదక్, సూర్యాపేట జిల్లాల అధ్యక్షులు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దావోస్ చర్చలకు హైదరాబాద్ ఫాలోఅప్: ప్రపంచ ఆర్థిక వేదికకు తెలంగాణ ప్రతిపాదన

జనవరి 22 (పల్లె వెలుగు)

జూలైఆగస్టులో వార్షిక సమావేశానికి సీఎం సూచన.తెలంగాణ రైజింగ్ 2047పై సానుకూల స్పందన. పెట్టుబడులుఆవిష్కరణల్లో భాగస్వామ్యానికి ముందడుగు. ప్రతి ఏడాది దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సు అనంతరం, దానికి అనుసరణగా హైదరాబాద్‌లో జూలై లేదా ఆగస్టు నెలల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో జరిగిన సమావేశంలో, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఈ ప్రతిపాదనను ప్రపంచ ఆర్థిక వేదిక ముందు ఉంచింది. వేగంగా మారుతున్న గ్లోబల్ వ్యాపార వాతావరణంలో జనవరిలో తీసుకునే నిర్ణయాలకు త్వరితగతిన అమలు దిశగా ఇది దోహదపడుతుందని ముఖ్యమంత్రి వివరించారు.ఈ సందర్భంగా ప్రపంచ ఆర్థిక వేదిక ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్, డిజిటల్ ఎకానమీ వ్యూహ విభాగాధిపతి మంజు జార్జ్‌తో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి వ్యూహాలపై చర్చ జరిగింది. తెలంగాణలో పారిశ్రామిక ప్రగతికి ఉన్న అవకాశాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రోత్సాహక విధానాలను ప్రపంచానికి మరింత విస్తృతంగా చూపించాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో స్పష్టం చేశారు.జూలైఆగస్టు నెలల్లో



ఫాలోఅప్ సమావేశం నిర్వహించాలన్న ప్రతిపాదనపై ప్రపంచ ఆర్థిక వేదిక ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. దావోస్‌లో జరిగిన చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఇటువంటి సమావేశం ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' నిర్వహిస్తున్న నేపథ్యంలో, హైదరాబాద్‌లోనూ ఇలాంటి ఫాలోఅప్ వేదికకు అవకాశాలు ఉన్నాయని జెరెమీ జర్గెన్స్ తెలిపారు. ఈ అంశంపై సమీప భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.సమావేశంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్, రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. ఈ విజన్ పరస్పర సహకారానికి అనుకూలంగా ఉందని ప్రపంచ ఆర్థిక వేదిక ప్రతినిధులు ప్రశంసించారు. అలాగే హైదరాబాద్‌లో బయోఆసియా2024 సందర్భంగా ప్రారంభించిన సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్తెలంగాణ పురోగతిపై చర్చ జరిగింది. ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాల్లో వేదిక భారత్‌లో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ ఇదేనని పేర్కొన్నారు. వ్యూహం, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు తెలంగాణను సుస్థిర అభివృద్ధిలో దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టే దిశగా ముందుకు తీసుకెళ్తాయని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.

# రాజ్యాంగ పరిరక్షణకు మనువుతో కాంతాబాయి పోరాటం!

జనవరి 22 (పల్లె వెలుగు)



అంబేద్కర్ స్నేహితుడు, ప్రఖ్యాత సంస్కృత పండితుడు గంగాధర నీల కంఠ సహస్ర బుద్ధి మనుస్మృతిని తగలబెట్టాలని ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు. దాన్నే డా.బి.ఆర్. అంబేద్కర్ ఆచరించి చూపాడు. "మనువు చాతుర్వర్ణ్యాన్ని సృష్టించడం వల్ల శ్రమ విభజన చేయలేదు. కుల విభజన చేశాడు" అని అన్నాడు. అదే విషయం తన 'ఫిలాసఫీ ఆఫ్ హిందూయిజం'లో రాశాడు. 'అబాలిషన్ ఆఫ్ కాస్ట్' 'హూ వర్ ద శూద్రాస్?' వంటి పుస్తకాలలో కూడా తను మనుస్మృతిని ఎందుకు వ్యతిరేకిస్తున్నాడోనన్నది వివరించాడు. 1927 డిసెంబర్ 25న మహద్‌లో అంబేద్కర్ మనుస్మృతిని తగులబెట్టి ఈ దేశ ప్రజలకు ఒక గొప్ప సందేశమిచ్చాడు. లోగడ రాజ్యాంగాన్ని వ్యతిరేకించేవారు దేశంలో అక్కడక్కడా ఉండేవారు. రానురాను వారు బలం పెంచుకుని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చారు. రిజర్వేషన్ విధానాన్ని నిరసిస్తూ ఒక సంస్థ ప్రతినిధులు ఢిల్లీలో రాజ్యాంగ ప్రతిని 2018లో దహనం చేశారు. దానికి సంబంధించిన వార్తలు, వీడియోలు దేశంలో దావానలంగా వ్యాపించాయి. ఫలితంగా తీవ్రమైన ప్రతిస్పందనలు కనిపించాయి. ఆ ఘటనకు సంబంధించి పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వీటన్నిటి ప్రభావంతో ప్రతివీధిలో, ప్రతి ఇంట్లో ఆ విషయం చర్చకు వచ్చింది. రాజ్యాంగాన్ని రద్దు చేసి, మనుస్మృతిని ఆచరణలోకి తేవాలని ఉవ్విళ్లూరుతున్న పాలకుల కనుసన్నల్లోనే ఆ దురాగతం జరిగి ఉంటుంది.

# విద్యారంగంలో కలిసి పనిచేద్దాం




జనవరి 22 (పల్లె వెలుగు)

కేంబ్రిడ్జి యూనివర్సిటీ వీసీ డెబ్బీ ప్రెంటిస్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఎయిడెడ్ స్కూళ్లలో 8-10 తరగతుల విద్యార్థులకు. కేంబ్రిడ్జి వర్సిటీ వీసీతో మంత్రి లోకేశ్ భేటీ. కేంబ్రిడ్జి యూనివర్సిటీ వీసీ డెబ్బీ ప్రెంటిస్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఎయిడెడ్ స్కూళ్లలో 8-10 తరగతుల విద్యార్థులకు కెపాసిటీ బిల్డింగ్‌లో భాగంగా వాతావరణ మార్పులపై అవగాహన, సుస్థిరత, భవిష్యత్తు నైపుణ్యాలపై కేంబ్రిడ్జి సర్టిఫైడ్ ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలోని వర్సిటీలతో కలిసి సంయుక్త పరిశోధన, కరిక్యులమ్ డెవలప్‌మెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజీలపై నిర్మాణాత్మక ఒప్పందానికి చొరవ చూపాలన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు డెడికేటెడ్ స్కాలర్‌షిప్‌లు, ఫాస్ట్ ట్రాక్ అడ్మిషన్ల ద్వారా ప్రోత్సాహం కల్పించాలని కోరారు. ఏఐ, డేటా సైన్స్, ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతికతలపై జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్‌ల కోసం ఏయూ, ఐఐటీ-తిరుపతి వంటి సంస్థలతో కేంబ్రిడ్జి వర్సిటీ కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. డెబ్బీ ప్రెంటీస్ స్పందిస్తూ.. భారత్‌లో సీఐఆర్ఎఫ్ ద్వారా వాతావరణ విద్య, బోధనా పద్ధతులు, డిజిటల్ స్కిల్స్, లాంగ్వేజ్ ప్రోగ్రామ్‌లపై దృష్టిసారించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు.

# ఏపీలో ట్రావెల్ బస్సు దగ్ధం

నంద్యాల జనవరి 22 (పల్లె వెలుగు)



టైర్లు పేలి అదుపు తప్పి కంటైనర్‌ను ఢీకొన్న వైనం. ముగ్గురు మృతి, 15 మందికి గాయాలు. నంద్యాల జిల్లా శిరివెళ్ల మండల కేంద్రంలోని 40వ జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున ప్రయివేట్ ట్రావెల్ బస్సు దగ్ధమైంది. ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా మరో 15 మంది గాయపడ్డారు. జిల్లా ఎస్పి సునీల్ షోరాన్ తెలిపిన వివరాల మేరకుడ ఎఆర్‌బిసివిఆర్ ట్రావెల్ బస్సు 36 మంది ప్రయాణికులతో నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు బుధవారం బయలుదేరింది. శిరివెళ్ల మెట్ట వద్దకు రాగానే బస్సు ముందు టైర్లు పగిలిపోయాయి. దీంతో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి అటువైపు రోడ్డులోకి వెళ్లి ఎదురుగా వస్తున్న కంటైనర్ వాహనాన్ని ఢీకొట్టింది. కంటైనర్ పల్టీలు కొడుతూ సర్వీస్ రోడ్డుపై పడిపోయింది. ఆ వెంటనే బస్సు, కంటైనర్‌లో మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో కంటైనర్ డ్రైవర్ అభిషేక్ (38), క్లీనర్ నవీన్ (40), ట్రావెల్ బస్సు డ్రైవర్ భాస్కర్ (40) అక్కడికక్కడే మృతి చెందారు. మంటల్లో వారి మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా మారిపోయాయి. మృతులు ముగ్గురూ కడప జిల్లా కేంద్రానికి చెందినవారు. ట్రావెల్ బస్సులో ఉన్న ప్రయాణికులు వెంటనే అప్రమత్తమై అద్దాలు పగులగొట్టి కిందికి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. ప్రయాణికులందరూ ఒకేసారి బయటకు రావడానికి ప్రయత్నించడంతో పాటు మంటలు వ్యాపించడంతో 15 మంది గాయపడ్డారు. మంటల్లో బస్సు, కంటైనర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. గాయపడిన వారిని నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎమ్‌డి.ఫరూక్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్, తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు.

# కార్మికవర్గం ప్రతిఘటిస్తోంది

జనవరి 22 (పల్లె వెలుగు)

ఈ నెలలో పాలస్తీనాలో పర్యటిస్తాం : 'నవతెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డబ్ల్యూఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి పాంబిస్ కిరిట్జిస్ ప్రపంచంలోని కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికవర్గం ప్రతిఘటిస్తోందని ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య (డబ్ల్యూఎఫ్‌టీయూ) ప్రధాన కార్యదర్శి పాంబిస్ కిరిట్జిస్ అన్నారు. కార్మికవర్గంపై నయా ఉదారవాద దాడి పెరిగిందని, దీన్ని తిప్పికొట్టేందుకు కార్మికవర్గం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. పాలస్తీనాలో అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చేపట్టే అమానవీయ చర్యలను ఖండించిన ఆయన, ఈనెలలో తన అధ్యక్షతన డబ్ల్యూఎఫ్‌టీయూ ప్రతినిధి బృందం పాలస్తీనాలో పర్యటిస్తుందని తెలిపారు. ప్రపంచ కార్మికసంఘాల సమాఖ్యలో ప్రపంచవ్యాప్తంగా 133 దేశాల నుంచి 100 మిలియన్లకుపైగా సభ్యులు ఉన్నారు. సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభకు విశాఖపట్నం వచ్చిన ఆయన 'నవతెలంగాణ ప్రతినిధి'తో ముచ్చటించారు. నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- అనంతలవట్టం ఆనందన్ నగర్ ప్రపంచంలో కార్మికహక్కులపై దాడి తీవ్రంగా జరుగుతోంది. దశాబ్దకాలంగా నయా ఉదారవాద దాడి వేగవంతమైంది. కార్మిక ఉద్యమ బలోపేతానికి కార్మికులను సమీకరించడం ఒక్కటే మార్గం. పెట్టుబడిదారి వ్యవస్థ సంక్షోభం చాలా తీవ్రంగా ఉంది. దీనివల్ల కార్మిక వర్గంపై సరికొత్త దాడి జరుగుతోంది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
శుక్రవారం 23-01-2026

# సంపాదకీయం

## నికరమైన ఉద్యమ శిఖరం కామ్రేడ్ బోస్



జనవరి 22 (పల్లె వెలుగు)

ఒక మహిమాన్విత నేత్రం మూతపడ్డది. ధీర గంభీర మహాసముద్రం తనువు చాలించింది. మనకోసం మన మధ్యన నడయాడిన పోరాటశక్తి తన ప్రస్థానానికి విరామం పలికింది. దిక్సూచిగా ఆకాశాన నిలిచింది. "నాయకులకు నాయకుడు", ఇన్సూరెన్స్ ఉద్యోగుల ఉద్యమ పితామహుడు కామ్రేడ్ చంద్రశేఖర బోస్ పశ్చిమబెంగాల్ రాజధాని కలకత్తాలో ఈనెల పదహారున ఉదయం మరణించారు. ఈ వార్త కార్మికోద్యమ నాయకులను, మరీ ముఖ్యంగా ఇన్సూరెన్స్ ఉద్యమ కార్యకర్తలను, ప్రజాతంత్ర ఉద్యమకారులను దిగ్భ్రాంతికి గురయ్యేలాగా చేసింది. ఆయన చనిపోవడానికి ఒక పదిహేను రోజులు వర్తమాన చరిత్రలో వెనక్కి వెళ్లి చూద్దాం. అది ఒరిస్సాలోని భువనేశ్వర్. అక్కడ ఒక పెద్ద హాలులో జరుగుతున్నది డెబ్బయేళ్ల బీమా ఉద్యోగుల పోరాట చరిత్రకు అద్దం పట్టే ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) ప్లాటినం జూబ్లీ కాన్ఫరెన్స్. ఆ హాలులో ఐదడుగుల ఎత్తు ఉన్న వేదిక మీదకు వాలంటీర్ల సహాయంతో ఒక వంద ఏళ్లు పైబడిన వయోవృద్ధ నాయకుడు మెట్ల మీదుగా వేదిక మీదికి వచ్చారు. అతన్ని చూసిన వెంటనే ప్రతినిధుల సభ కరతాళ ధ్వనులతో మార్మోగింది. అవి నిస్సారపు చప్పట్లు కావు. లేక నూట నాలుగేళ్ల వయసు ఉన్న ఒక పెద్ద మనిషి వేదికను ఎక్కగలిగినందుకు ఆశ్చర్యంతో చేసిన కరతాళ ధ్వనులు కావు. అవి ఎల్ఐసి కార్మిక ఉద్యమ నాయకుడిగా ఆయన చూపిన పోరాట పటిమకు, ఎల్ఐసి ఉద్యోగుల ఉద్యమం పట్ల అయన చూపిన ఆచంచెల అంకిత భావనకు ఉత్తేజితులై, వినమ్రులై మహాసభ ప్రతినిధులు చేసిన లాల్ సలాములు.లక్షా పదివేల మంది సభ్యులున్న ఉద్యోగుల సంఘానికి బోస్ కేవలం నాయకుడు మాత్రమే కాదు, ఎల్ఐసి ఉద్యోగుల చైతన్య స్ఫూర్తి ప్రతినిధి, ప్రదాత కూడా. భారతదేశంలో ఇన్సూరెన్స్ కంపెనీల చరిత్ర చెబితే అది చరిత్ర కాబోదు. ఇన్సూరెన్స్ కంపెనీలతోపాటు ఇన్సూరెన్స్ ఉద్యోగుల పోరాట చరిత్ర కూడా చెప్పాలి. అప్పటికి అది పూర్తి చరిత్ర కాబోదు. ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘ నిర్మాణానికి చెమటోడ్చి, అవిశ్రాంతంగా పనిచేసిన కార్మిక నాయకుల చరిత్రను చెప్పాలి. అయినా దాన్ని సంపూర్ణ చరిత్ర అనలేము. అందులో బోస్ చేసిన కృషి సాధించిన విజయాలు చెప్పకపోతే అది అసంపూర్ణమై తీరుతుంది. బీమా ఉద్యమ ఆవిర్భావ చరిత్ర నుండి, దాని పెరుగుదల నుండి, అది సాధించిన విజయాల నుండి చంద్రశేఖర్ బోస్ వ్యక్తిగత చరిత్రను విడదీయలేము. రెండు ఒకదానితో ఒకటి అల్లుకుపోయి, ముందుకు సాగాయి. బీమా కార్మికుల సంఘం ఆవిర్భవించిన నాటి నుండి, ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నది. అయినా మొక్కవోని దీక్షతో దేశవ్యాప్త కార్మిక పోరాటాలను నడిపింది. సార్వత్రిక సమ్మెల్లో ఇతర కార్మిక సంఘాలతో పాటు భాగస్వామి అయింది. ఈ పోరాటాలలోను, ఉద్యోగుల పని నిబంధనలు, వారి జీవితాలను మెరుగుపరచడంలో కామ్రేడ్ బోస్ తోడ్పాటు వెలగట్టలేనిది. దేశ స్వాతంత్రోద్యమం స్ఫూర్తితో, కార్మిక వర్గ సిద్ధాంతంపై అచంచల విశ్వాసంతో, కామ్రేడ్ బోస్ తన జీవితాన్నంతా సామాజిక న్యాయం, కార్మికుల విముక్తి కోసం అంకితం చేశారు. 1951లో ఏఐఐఈఏ ఏర్పాటులో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత తన సహచరులైన కామ్రేడ్ సునీల్ మైత్రా, కామ్రేడ్ సరోజ్ చౌధురి, కామ్రేడ్ ఎన్.ఎం. సుందరం, కామ్రేడ్ ఆర్.పి. మన్‌చందలతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ ఉద్యమానికి దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని అందించారు. మధ్యతరగతి సేవా రంగ కార్మిక ఉద్యమంలో తిరుగులేని స్థానం సంపాదించి పెట్టారు. బీమారంగ జాతీయాకరణ, వేతనాల క్రమబద్ధీకరణ, బోనస్, డిఏ, పెన్షన్ కోసం పోరాటం, ప్రయివేటీకరణకు వ్యతిరేక ఉద్యమం, బీమా రంగం ప్రభుత్వ రంగ స్వభావాన్ని పరిరక్షించడం వంటి బీమా ఉద్యోగుల ప్రతి ప్రధాన పోరాటంలోనూ కామ్రేడ్ బోస్ మార్గదర్శకత్వం వేసిన స్పష్టమైన ముద్ర కనిపిస్తుంది. ఆయన స్పష్టమైన ఆలోచన, వ్యూహాత్మక నైపుణ్యం, చర్చల సామర్థ్యం, నైతికత్వం ఏఐఐఈఏ నడిపిన అన్ని ఆయన కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత తన సహచరులైన కామ్రేడ్ సునీల్ మైత్రా, కామ్రేడ్ సరోజ్ చౌధురి, కామ్రేడ్ ఎన్.ఎం. సుందరం, నాయకుడు మాత్రమే కాదు, ఎల్ఐసి ఉద్యోగుల చైతన్య స్ఫూర్తి ప్రతినిధి, ప్రదాత కూడా. భారతదేశంలో ఇన్సూరెన్స్ కంపెనీల చరిత్ర చెబితే అది చరిత్ర కాబోదు. ఇన్సూరెన్స్ కంపెనీలతోపాటు ఇన్సూరెన్స్ ఉద్యోగుల పోరాట చరిత్ర కూడా చెప్పాలి. అప్పటికి అది పూర్తి చరిత్ర కాబోదుకామ్రేడ్ ఆర్.పి. మన్‌చందలతో పాటు ఇతర దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని అందించారు. మధ్యతరగతి సేవా రంగ కార్మిక ఉద్యమంలో తిరుగులేని స్థానం సంపాదించి పెట్టారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ ఉద్యమానికి దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని అందించారు. ఉద్యమాలపై చెరగని ముద్రవేశాయి.

# ఫిబ్రవరి 12 సమ్మెతో సత్తా చాటుదాం



జనవరి 22 (పల్లె వెలుగు)

బీజేపీ విధానాలు కార్మికవర్గ ఉనికికే ప్రమాదం. ప్రతిఘటనతోనే సమాధానం : సమ్మె సన్నాహక సదస్సులో కార్మిక సంఘాల నేతలు."హక్కుల రక్షణ కోసం పోరాటాలను ఉధృతం చేద్దాం. సమరశీల పోరాటాలతో కార్మిక వర్గంపై మోడీ ప్రకటించిన యుద్ధాన్ని పదునైన ఐక్య పోరాటాలతో ప్రతిఘటిద్దాం. మంత్రాలకు చింతకాయలు రాలవు. పోరాటమా? వెనకడుగు వేయటమా? ఇది కార్మిక వర్గం ముందున్న సవాల్. ఈ దేశం కార్మిక, రైతు, వ్యవసాయ, సబ్బండ ప్రజలదా? లేక అదానీ, అంబానీలదా? తేల్చుదాం. కార్మికవర్గం జోలికొస్తే.. ఉత్పత్తి స్తంభన జరుగుతుంది'అని మోడీకి సవాలు విసురుదాం అంటూ కార్మిక సంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్ఎం ఎస్, సీఐటీయూ, టీయూసీఐ, ఐఎఫ్‌టీయూ, బీఆర్‌టీయూ, టీఎన్‌టీయూసీ, ఏఐయూటీయూసీ ఆధ్వర్యంలో 'కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వచ్చే నెల 12న సార్వత్రిక సమ్మె'కు సన్నద్ధంగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నర్సింహా, హెచ్ఎంఎస్ రాష్ట్ర ఉపేందర్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎల్ పద్మ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఏఐయూటీయూసీ రాష్ట్ర నాయకులు బాబురావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సదస్సులో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం బరితెగించి హరిస్తున్నదని విమర్శించారు. కార్పొరేట్లకు లాభాల కోసం వారికి అనుకూల విధానాలను నిర్లజ్జగా తీసుకొస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి12 సమ్మె సమాయత్తంలో భాగంగా శుక్ర, శనివారాల్లో సమ్మె నోటీసులు అందజేయాలనీ, ఫిబ్రవరి 2న జిల్లా సదస్సులు నిర్వహించాలనీ, కార్మికుల పని ప్రదేశాలతో పాటు, క్షేత్ర స్థాయిలో మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రచారం నిర్వహించాలనే తీర్మాన పత్రాన్ని ప్రవేశపెట్టగా సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం ఐఎన్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జనక్ ప్రసాద్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రెబ్బారామారావు, టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు కె సూర్యం, ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, ఏఐయూటీయూసీ రాష్ట్ర కార్యదర్శి భరత్ వచ్చే నెల 12న కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు తలపెట్టిన కార్మిక సమ్మె అవశ్యకతను వివరించారు. అక్టోబర్ 8న ప్రభుత్వం 'డ్రాఫ్ట్ లేబర్ పాలసీ-శ్రమ శక్తి నీతి-2025 (కార్మిక వ్యతిరేక ముసాయిదా-2025)ను కార్మిక సంఘాలతో చర్చించకుండానే, నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు పూనుకున్నదని విమర్శించారు.

# నూతనోత్తేజాన్ని నింపిన సింగరేణి మహాసభలు



జనవరి 22 (పల్లె వెలుగు)

తెలంగాణాకు ఆర్థికంగా కీలకమైన ఆదాయ వనరుగా ఉంటూ ఉపాధి కల్పనలో, అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న సింగరేణి బొగ్గుగనుల పాత్ర అందరికి తెలిసిందే. కార్మికుల కష్టం, చెమట చుక్కల ధారపోతలో దినదినాభివృద్ధి చెంది లాభాల బాటలో పురోగమిస్తున్నది. గని కార్మికుల హక్కుల కోసం ఎందరో నాయకుల త్యాగాల చేసిన ఫలితంగా సంఘటిత ఉద్యమం రూపుదిద్దుకున్నది. పాలకవర్గాల తొత్తు సంఘాలు, సంస్కరణవాద సంఘాలకు బలమైన ప్రాతినిధ్యం ఉన్నా కార్మికుల పక్షాన నికరంగా నిస్వార్థంగా మొక్కవోని దీక్షతో పోరాడుతున్న ఎర్రజెండా సంఘాలలో సీఐటీయూ పాత్ర నేడు కీలకంగా వుంది. 1978లో సింగరేణిలో పురుడు పోసుకుని దినదిన ప్రవర్ధమానంగా ఎదుగుతూ 2025 జనవరి 18న 17వ మహాసభలు మందమర్రి పట్టణంలో నిర్వహించుకుంది. పాత, కొత్తతరం నాయకత్వాన్ని కలగలిపి ఎంపిక చేసుకొని నవనవోన్మేషంతో తొణికిసలాడుతున్నది. రానున్నకాలంలో సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మిక హక్కుల రక్షణ కోసం మరిన్ని సమర శీల పోరాటాలకు సిద్ధమైంది. 1978లో సింగరేణిలో సీఐటీయూ యూనియన్ కా॥జార్జి, పర్సా సత్యనారాయణ, మంచికంటి కిషన్‌రావు, పి. రాజారావుల వంటి నాయకుల సారధ్యంలో ఏర్పడింది. నేటికీ పి.రాజారావు 85 ఏళ్ల వయస్సులో కూడా సంఘం నాయకత్వంలో ఉన్నారు. 35 ఏళ్ల వయసున్న యువరక్తంతో రాష్ట్ర నాయకత్వాన్ని ఎంపిక చేసుకోవడం సింగరేణి భవిష్యత్ ఉద్యమాలకు సీఐటీయూ కొత్త వారసత్వాన్ని ఆవిష్కరించింది. సింగరేణిని ప్రయివేటీకరించాలనే పాలకుల పన్నాగాలను తిప్పికొట్టే ఉద్యమాలకు ఆ..నాయకత్వం సిద్ధమవుతోంది. బొగ్గు రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ. 1973లో నాటి కేంద్ర ప్రభుత్వం బొగ్గు రంగంలో ప్రయివేటు కంపెనీలను జాతీయం చేస్తూ కోల్‌మైన్స్ (నేషనలైజేషన్)యాక్టును తీసుకు వచ్చింది. కోల్ ఇండియాను ఏర్పాటు చేసింది. బొగ్గు బావులన్నీ ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాయి. ఆర్థికాభివృద్ధికి తోడ్పడింది. ఉపాధి లభించింది. 2011 నాటికి 'మహారత్న' హోదా పొందింది. కోల్ ఇండియా నేటికి 2,20,000 మంది ఉద్యోగులతో ఉంది. 83 మైనింగ్ ప్రాంతాలలో 322 బొగ్గుబావులు కలిగివుంది. వీటిలో 138 అండర్‌గ్రౌండ్, 171 ఓపెన్ కాస్ట్, 13 మిక్స్‌డ్ మైన్స్ ఉన్నాయి. వీటిపైన అదానీ, వేదాంత, హిందాల్కో లాంటి బడా కార్పొరేట్ సంస్థల కన్నుపడింది. 2014లో దేశంలో మోడీ నాయకత్వం బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కోల్‌మైన్స్ (స్పెషల్ ప్రొవిజన్) యాక్టు 2015 తీసుకువచ్చి ప్రయివేటు వారికి బొగ్గు తవ్వుకోవడానికి అనుమతించింది. మినరల్ మైన్స్ (సవరణ) చట్టం 2020 ప్రకారం కమర్షియల్ మైనింగ్‌కు అవకాశమిచ్చింది. దీనివల్ల నేడు ఆదానీ ఛత్తీస్‌గఢ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ లో 17మైన్స్‌లో బొగ్గు తీస్తున్నారు. ఆస్ట్రేలియా, ఇండోనేషియాకు విస్తరించాడు. దేశంలో 170 కి॥మీ॥ పరిధిలో బొగ్గు తవ్వకాలకు అనుమతి పొందాడు.2020 నుండి నేటి వరకు 133 బొగ్గు బ్లాకులు వేలం వేశారు. మరోపక్క రాష్ట్రం, కేంద్రం 51:49 వాటాతో రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని మన సింగరేణి కాలరీస్ సంస్థకు 105 ఏళ్ల చరిత్ర ఉంది. తెలంగాణాలో బొగ్గు తీయడానికి పుట్టిందే సింగరేణి సంస్థ. నేడు క్రమంగా ప్రయివేటు వారి చేతుల్లోకి వెళ్తున్నది. కేంద్ర బీజేపీ తీసుకు వచ్చిన విధానాల వల్ల తెలంగాణాలో బొగ్గు నిల్వలను తవ్వుకోవాలంటే వేలం పాటలో పాల్గొనవల్సిన దుస్థితి ఏర్పడింది.సత్తుపల్లి ఓసి-3, కోయగూడెం ఓసి -2 బ్లాకులు ప్రయివేటువారికి కట్టబెట్టినా నేటి వరకు ఒక్క మట్టి పెల్లతీయలేదు. మళ్లీ మణుగూరు ఓసి-2 ఎక్స్‌టెన్షన్ బ్లాకు, తాడిచెర్ల 2 బ్లాకులను వేలంపాటలో పెట్టబోతున్నారు. వీటివల్ల సింగరేణికే వస్తాయనే గ్యారంటీ లేదు. ఒకవేళ వచ్చినా సింగరేణి సంస్థ బొగ్గు తవ్వకం ప్రయివేటు వారికే అప్పగిస్తుంది. సింగరేణి తమ సంస్థ కార్మికులతోనే బొగ్గు తవ్వకాలు చేపట్టాలనేది సీఐటీయూ డిమాండ్. కేంద్రం తెలంగాణాలోని బొగ్గుబావులన్నీ సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కాలంలో ఉద్యమం చేసింది. సీపీఐ(ఎం) సింగరేణి పరిరక్షణ యాత్ర చేపట్టింది. సీఐటీయూ అన్ని సంఘాలను కలుపుకొని రాజ్‌భవన్ ముట్టడి చేపట్టింది. మన రాష్ట్రానికి చెందిన జి.కిషన్‌రెడ్డి గనుల శాఖమంత్రిగా ఉన్నా తెలంగాణాకు ఒరిగిందేమీ లేదు. పైగా హైదారాబాద్ నుండే వేలం పాటలు ప్రారంభించారు. సింగరేణి ప్రయివేటీకరణే పాలకుల లక్ష్యం! రాబోయే కాలంలో పేరుకు సింగరేణి బోర్డు ఉంటుంది. బొగ్గు తవ్వకం, రవాణా ప్రభుత్వం చేతుల్లో ఉండదు. అంతా ప్రయివేటు చేతుల్లో ఉంటుంది. గోదావరి పరివాహక ఆరు జిల్లాల నిరుద్యోగులకు ఇక మొండిచెయ్యే! ఎందుకంటే, రానున్న పదేళ్లలో భూగర్భ బొగ్గు గనులన్నీ మూతపడుతాయి. పది వేల మంది కార్మికులు ఐదేళ్లలో మిగులు (సర్‌ప్లస్) తేలుతున్నారు. వారి భవిష్యత్ అగమ్యగోచరం. ఇప్పటికే ఓపెన్ కాస్టుల్లో బొగ్గుతవ్వకం, రవాణా అంతా ఔట్‌సోర్సింగ్‌కు ఇచ్చారు.అండర్ గ్రౌండ్‌లో బొగ్గు తవ్వే భారీ యంత్రాల నిర్వహణ ప్రయివేటు సంస్థలదే. పర్మినెంట్ మ్యాన్‌పవర్ ఒకనాడు లక్ష మందిపైన ఉంటే 2025 నాటికి 38వేలకు పడిపోయింది. కాంట్రాక్టు కార్మికుల సంఖ్య 27వేలకు పెరిగింది. బొగ్గు ఉత్పత్తి అనేకరెట్లు పెరిగింది. లాభాలు పెరిగాయి. ఒడిస్సాలో తీసుకున్న నైని బ్లాక్‌లో మొత్తం కాంట్రాక్టీరణే. ఒక్కరు కూడా సింగరేణి కార్మికుడు కాదు. సింగరేణి విస్తరణ పేరుతో రాజస్థాన్, ఒడిస్సా, కర్నాటకలో సోలార్, బంగారం ప్రాజెక్టుల్లో పెట్టు బడులు పెడుతున్నారు. సింగరేణి పదేళ్లలో 80,643 కోట్లు కేంద్ర రాష్ట్రాలకు చెల్లించింది. సింగరేణికి మన రాష్ట్ర ప్రభుత్వం 48వేల కోట్ల బకాయి పడింది.రోడ్లు, డ్రెయినేజీలు, మెడికల్ కాలేజీలు, ఐఎఎస్ కోచింగ్‌లకు, మొక్కలకు, జాతరలకు సింగరేణి సొమ్ము వాడుతున్నారు. రానున్న కాలంలో అటు బొగ్గుబావులు కొత్తవి రాక, ఇటు బకాయిలు పెరిగి కార్మికులకు,బ్లాకులు ప్రయివేటువారికి కట్టబెట్టినా నేటి వరకు ఒక్క మట్టి పెల్లతీయలేదు. మళ్లీ మణుగూరు ఓసి-2 ఎక్స్‌టెన్షన్ బ్లాకు, తాడిచెర్ల 2 బ్లాకులను వేలంపాటలో పెట్టబోతున్నారు. వీటివల్ల సింగరేణికే వస్తాయనే గ్యారంటీ లేదు. ఒకవేళ వచ్చినా సింగరేణి సంస్థ బొగ్గు తవ్వకం ప్రయివేటు వారికే అప్పగిస్తుంది. సింగరేణి తమ సంస్థ కార్మికులతోనే బొగ్గు తవ్వకాలు చేపట్టాలనేది సీఐటీయూ డిమాండ్. కేంద్రం తెలంగాణాలోని బొగ్గుబావులన్నీ సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కాలంలో ఉద్యమం చేసింది. సీపీఐ(ఎం) సింగరేణి పరిరక్షణ యాత్ర చేపట్టింది. సీఐటీయూ అన్ని సంఘాలను కలుపుకొని రాజ్‌భవన్ ముట్టడి చేపట్టింది. మన రాష్ట్రానికి చెందిన జి.కిషన్‌రెడ్డి గనుల శాఖమంత్రిగా ఉన్నా తెలంగాణాకు ఒరిగిందేమీ లేదు. పైగా హైదారాబాద్ నుండే వేలం పాటలు ప్రారంభించారు. సింగరేణి ప్రయివేటీకరణే పాలకుల లక్ష్యం! రాబోయే కాలంలో పేరుకు సింగరేణి బోర్డు ఉంటుంది. బొగ్గు తవ్వకం, రానున్నకాలంలో సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మిక హక్కుల రక్షణ కోసం మరిన్ని సమర శీల పోరాటాలకు సిద్ధమైంది. 1978లో సింగరేణిలో సీఐటీయూ యూనియన్ కా॥జార్జి, పర్సా సత్యనారాయణ, మంచికంటి కిషన్‌రావు, పి. రాజారావుల వంటి నాయకుల సారధ్యంలో ఏర్పడింది. నేటికీ పి.రాజారావు 85 ఏళ్ల వయస్సులో కూడా సంఘం నాయకత్వంలో ఉన్నారు.రవాణా ప్రభుత్వం చేతుల్లో ఉండదు. ప్రజలకు తీవ్రం నష్టం జరిగే పరిస్థితి ఏర్పడింది. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు మాత్రం సింగరేణి సొమ్ముతో ధనవంతువులవుతున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com